నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
శుక్రవారం 01 సెప్టెంబర్ 2023

నేడు జాగో తెలంగాణ సదస్సు

నవతెలంగాణ -మహబూబ్ నగర్

జాగో తెలంగాణ ఆధ్వర్యంలో శుక్రవారం సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎస్ఎం ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రము 4 నుంచి 7 వరకు న్యూ విజన్ కన్వెన్షన్ హాల్,రైల్వే స్టేషన్ రోడ్,మహబూబ్ నగర్ జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా జస్టిస్ బి చంద్రకుమార్, మాజీ రిటైర్డ్ అధికారి ఆకుసూరి మురళి పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రం లో ఉన్న భయంకరమైన అవినీతి ఆర్థిక దోపిడీ కి వ్యతిరేకంగా ఈ సదస్సు ఉంటుందన్నారు. దేశంలో జరుగుతున్న విద్వేష, విభజన పేదల వ్యతిరేక రాజకీయాలకు వ్యతిరేకంగా జాగో తెలంగాణ తెలంగాణ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సదస్సులో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పట్టణంలోని ముఖ్యులు రాజకీయ విశ్లేషకులు, మేధావులు భారీ ఎత్తున పాల్గొనాలని కోరారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృత్యువాత



నవతెలంగాణ- మహమ్మదాబాద్

విద్యుత్ షాక్‌తో గేద మృతువాత చెందిన ఘటన మండలంలోని జూలపల్లి చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన పోన్సని శంకరయ్య అనే రైతు తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం గేదెను తాడుతో కట్టేసి రోజు మాదిరిగా ఇంటికి వచ్చినాడు, ఉదయము పొలం దగ్గరికి వెళ్లి చూడగా తాడు తెంపు కొని బోర్‌స్టార్ట్ దగ్గరకు మేతకు పోయి స్టార్టర్ తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు గుర్తించాడు. దీంతో 80 వేల రూపాయలు ఆస్తి నష్టం వాటిలిందని ఆవేదన వ్యక్తం చెందారు. గ్రేట్ మృతి ద్వారా జీవనాధారం సాగించే తన కుటుంబం ఆధారం కోల్పోయిందని విద్యుత్ శాఖ, ప్రభుత్వం సంయుక్తంగా ఆదుకోవాలని రైతు, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కమలంలో బీటలు

- జీరో స్థాయికి పడిపోయిన గ్రాఫ్
- స్వయంకతాపరాధం వల్లే పరిస్థితుల వల్లే ఈ మార్పులు
- కేంద్రంలో అధికారం నిలబెట్టుకోవడానికి ఎత్తుగడలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కమలం పార్టీకి బీటలు వాడుతున్నాయి. మొన్నటి వరకు సగానికి పైగా సీట్లు గెలుస్తామని చెప్పుకుంటున్నా కమలనాదులకు వారి విధానాల వల్ల మూడో స్థాయికి నెట్టు వేయబడ్డారు. ప్రజలకు ఆమోదమైన మేనిఫెస్టో లేకపోవడమేగాక కేంద్రంలోనీ బీజేపీ అవలంబిస్తున్న విధానాలు వల్ల ప్రజలు క్రమంగా ఆ పార్టీకి దూరమవుతున్నారు. నారాయణపేట ,గద్వాల,కల్వకుర్తిలో ఆ పార్టీ గెలుస్తుందన్న నమ్మకం రాష్ట్ర నాయకత్వంలో ఉండేది. ఇప్పుడు గెలవడం కాదు మూడో స్థాయికి పడిపోయిన పరిస్థితి ఉంది. దీంతో కమలనాదులకు మింగుడు పడడం లేదు. ఏ నియోజకవర్గంలోనూ గట్టి పోటీ ఇచ్చే పరిస్థితులు కనబడడం లేదు.

నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్‌నగర్లో మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, గద్వాలలో డీకే అరుణ, కల్వకుర్తిలో ఆచారి ,అచ్చంపేటలో సతీష్ మాదిగ, వీరి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు.మిగతా చోట్ల ఎవరికి టికెట్ ఇస్తారో ఇంకా నిర్ణయం జరగలేదు. ఇటీవల జరుగుతున్న రాజకీయ పరిణామాలు ఆ పార్టీ నాయకుల గెలుపోటములపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్‌ను మార్చడం వల్లే పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడిందని పలువురు తెలిపారు. మహబూబ్‌నగర్లో 14 నియోజకవర్గాల్లో పర్యటిస్తున్న ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేల భవితవ్యం తేలినట్లు విశ్వసనీయ సమాచారం. బండి మార్పుతో పాటు లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయకపోవడం వల్ల పార్టీ ప్రతిష్ట దిగజారిందని, ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయినట్లయిందని వారికి ఫీడ్ బ్యాక్ అందినట్లు తెలుస్తోంది. రెండు నెలల కింద ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 5 నియోజకవర్గాల్లో బీజేపీ గెలుస్తుందని భావించారు. కల్వకురి, గద్వాల, నారాయణపేట, మక్తల్, మహబూబ్ నగర్లో బీజేపీ కొంత క్యాడర్ ఉంది. అందుకు తగ్గట్టుగా పార్టీ కార్యక్రమాలను విస్తతంగా పచారం చేస్తున్నారు. కానీ ఇప్పుడు ఒక్కసారిగా బీజేపీకి ఇమేజ్ పడిపోయింది. రాష్ట్రం లో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలు ఆ పార్టీని ప్రజల నుంచి దూరం చేసింది. పనితీరు, వాస్తవిక రాజకీయ అంశాలు, ప్రజలు ఏం కోరుకుంటున్నారో ఊహించుకోకుండా ముందుకెళితే ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని కొంతమంది నాయకులు తెలిపారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు ఇప్పుడు జిల్లాలో రాజకీయ పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రాథమిక చర్యలకు శ్రీకారం చుట్టింది.రాజకీయ పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి ఎమ్మెల్యేలు తెలంగాణకు వచ్చారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, పార్టీపై ప్రజల్లో ఉన్న అభిప్రాయంపై ఎమ్మెల్యేలు ప్రధానంగా ఆరా తీశారు. కాగా వారి పర్యటన నేటితో ముగియనుంది.



ప్రత్యామ్నాయంగా ఎదిగి..

క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్న ఎమ్మెల్యేలకు బండిని మార్చడం, కవితను అరెస్ట్ చేయకపోవడం వల్లే బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగిన బీజేపీ ప్రజలకు దూరమైనట్లు ఫీడ్ బ్యాక్ అందినట్లు చెబుతున్నారు. కాగా 14 అ సెంబ్లీ నియోజకవర్గాల్లో పరిస్థితులకు సంబంధించిన నివేదికలు ఎమ్మెల్యేలు అధిష్టానానికి అందించనున్నారు. దీని ఆధారంగా నేతల పనితీరును బట్టి అసెంబ్లీలో ఏ ఏ నాయకునికి ప్రజల మద్దతు ఉందో వారికే టికెట్ కేటాయించాలనేది అధిష్టానం నిర్ణయించుకునే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

దెబ్బతీసిన మతతత్వం

బీజేపీ అలంబిస్తున్న మతతత్వ విధానాల వల్ల లౌకికవాదానికి దెబ్బ తగిలింది. తెలంగాణలో హిందూ ముస్లింలు అన్నదమ్ములవలె జీవించేవారు. మత విధానాల వల్ల వీరి మధ్య విభజన రేఖలొచ్చాయి. బీజేపీ అంటేనే ముస్లింలకు మింగుడు పడడం లేదు. ముఖ్యంగా లౌకిక తత్వానికి గొడ్డలి పెట్టుగా ఉన్న బీజేపీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు రాజకీయ విశ్లేష కులు సూచిస్తున్నారు.



నాగరికతకు పెట్టింది పేరు పద్మశాలీలు : మంత్రి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నాగరికతకు పెట్టింది పేరు పద్మశాలీలని, పద్మశాలీల వల్లనే సమాజం గౌరవంగా బతుకుతున్నదని రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్, సాంస్కృతిక, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన నూలు పౌర్ణమి, పద్మశాలి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కులదైవమైన మార్కండేయ స్వామి దేవాలయ నిర్మాణం కోసం స్థలం మంజూరు చేస్తే మంచి దేవాలయం నిర్మాణం చేసుకోవడం అభినందనీయమన్నారు. అలాగే పద్మశాలి కళ్యాణమండపం, స్కిల్ డెవలప్ మెంట్ కోసం 65 లక్షలు మంజూరు చేశామన్నారు. పద్మశాలీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. చేనేత కార్మికులకు చేనేత బంధు, చేనేత బీమా పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. మాదిగీత, మీదినేత అని కొనియాడారు. అంతకుముందు మంత్రి శివునికి పూజలు చేశారు. అనంతరం తెలంగాణ పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (టీపోపా) జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్, ఎంసెట్ లలో ప్రతిభ కనబరచిన పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకరరావు, అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపోపా ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకరరావు, జిల్లా కార్యదర్శి బిజ్జ శంకర్, సంఘం నాయకులు సూరప్రతాప్, కొంగరి సత్యనారాయణ, కడదాసు సత్యనారాయణ, పల్లాటి బుచ్చన్న, ఒగ్గు సత్యనారాయణ, బోగం శివాజి, జన్ను వేంకటేష్, కెంచె రవిప్రకాష్, వింజపూరి రవి, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పల్లాటి బాలరాజు, ఉపాధ్యక్షులు కోడి రాజశేఖర్, యువజన సంఘం నాయకులు కడదాసు సత్యనారాయణ, కొంగరి వేంకటేష్, తాటి రాజేష్, నీలి కిశోర్, కోడి సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్ల సమ్మె 67వ రోజులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని గత 67 రోజులుగా కావస్తున్న ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి లేదని ధర్నా చౌక్ లో జిల్లా గౌరవ అధ్యక్షులు పి విజయకుమార్ అన్నారు. గురువారం దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల స్కూల్ స్వీపర్లు రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. నెలకు 1623 రూపాయలు మరికొందరికి 4 వేల రూపాయలు ఇస్తే కుటుంబం ఎలా గడుస్తాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 27,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. చాలీచాలని వేతనాలతో ఆరోగ్యం చిదించి ఎంతోమంది సీపర్లు చనిపోయారని వారు గుర్తు చేశారు. కనీస వేతనం 27,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, చనిపోయిన వారి కుటుంబంలో ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర అధ్యక్షులు జి ఘటన, జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కాజా పాషా, యాదయ్య, జయమ్మ, రత్నమ్మ, చెన్నమ్మ వెంకటయ్య, నాగరాజు, బాలరాజు రాములు ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసిఆర్ దే : ఎమ్మెల్యే



నవతెలంగాణ- జడ్చర్ల

తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసిఆర్ దే. జడ్చర్ల మండలం నసురుల్లాబాద్ తండా పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్చర్ల మండలం నసారుల్లాబాద్ తండాలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పర్యటించారు. తండాలో నిర్మించబోయే నూతన గ్రామ పంచాయతీ భవనానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దాలుగా తండాలను ఎవరు పట్టించుకోలేదన్నారు. తండాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వాటిని గ్రామ పంచాయతీలుగా మార్చి క్షేత్రస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అంద చేయాలనేదే సీఎం కేసీఆర్ గారి ఉదేశ్యమన్నారు. మిషన్ భగీరథ తాగునీటితో పాటు రహదారులను అభివృద్ధి చేయడంతో రవాణా వ్యవస్థ కూడా మెరుగైందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కొడ్గల్ యాదయ్య, నసురుల్లాబాద్ సర్పంచ్ ప్రనిల్ చందర్, పాల్గొన్నారు.

ఆడకూతురు వివాహానికి ఆర్థిక సాయం

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని ఈద్గాన్ పల్లి గ్రామ పంచాయతీకి చెందిన కాగుల రాములు యాదవ్ కూతురు మానస వివాహానికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి 10 వేల ఆర్థిక సాయన్ని అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలివేల శ్రీనివాస్, డేవిడ్, బాలకిషన్ జీ, బీసీ సెల్ మండల అధ్యక్షులు జనిగల శేఖర్ యాదవ్, పార్టీ గ్రామ అధ్యక్షులు కాగుల రాములు యాదవ్, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నరేందర్ రెడ్డి, బాలయ్య యాదవ్, అభిమన్యు యువసేన మండల ఉపాధ్యక్షులు రాఘవేందర్, బండారి నర్సింహా, నాగయ్య, మంగలి యాదగిరి, శ్రీను, రాములు, పెంటయ్య, ధరమోని మల్లేష్, జవ్వాజీ గణేష్, రాము, సుంకు శ్రీకాంత్ ఊరడి మలేష్, బాలస్వామి కుర్మయ్య, అఖిల్, పవన్, వెంకట్ గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామనికి చెందిన పండ్ల గోపాల్ కూతురు నవనీత వివాహానిక బీఆర్ఎస్ పార్టీయువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి 10,000/-రూపాయల ఆర్థిక సాయన్ని అందించారు. కార్యక్రమంలో లక్ష్మిదేవిరంజిత్ గౌడ్, వార్డు సభ్యులు లింగమయ్య, రామస్వామి, గ్రామ అధ్యక్షులు నర్సింహులు, లలిత, రమేష్, రామస్వామి రమేష్, చెన్నకృష్ణ, చాకలి శివలింగం, రమేష్, అంజి, భాస్కర్, నరేష్, యాదయ్య గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి

- రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని చిన్నదర్పల్లి, తిరుమల కుచ్చ తండా గ్రామాలను కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు గురువారం రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో భారతీయ రాష్ట్ర సమితి పార్టీలో చేరారు ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ తోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని అన్నారు ముందుగా పార్టీ కండువాను కప్పి వారిని పార్టీలోకి స్వాగతించారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతుందని అన్నారు రైతులకు ఉచిత కరెంటు వృద్ధాప్య పెన్షన్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతు బీమా రైతు బంధు వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం చేపడుతుందని అన్నారు అభివృద్ధిని చూసి అన్ని పార్టీలల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు తమ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు వంద మంది కార్యకర్తలు పార్టీలో చేరడం సంతోషకరమని అన్నారు అందర్నీ సమన్వయపరిచి పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మూడ చైర్మన్ గంజి వెంకన్న మున్సిపల్ చైర్మన్ కే.సి నర్సింలు, కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్ ,పలువురు పాల్గొన్నారు.



ప్రేమకు ప్రతిరూపమే రాఖీ





నవ తెలంగాణ -మిడ్జిల్

మండల కేంద్రంతో పాటు వాడియాల బోయినపల్లి వల్లభురావుపల్లి దోనూరు తదితర గ్రామాలలో పద్మశాలిల ఆరాధ్య దైవమైన దేవాలయంలోని మార్కండేయకు నూరు పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రంలోని వోడుక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, వాడియాల ఆంజనేయస్వామి దేవాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం పూర్ణిమ వేడుకలు మార్కండేయ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాడియాల సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ యాదమ్మ, గంజి శేఖర్ గంజి యాదయ్య మారేపల్లి శేఖర్, శ్రీనివాసులు, జంగయ్య, మల్లేష్, సత్యనారాయణ, రమేష్ శ్రీనివాసులు, యాదయ్య ,సురేందర్, పాల్గొన్నారు.

మిడ్జిల్ : అన్నాచెల్లెళ్ల అక్క తమ్ముళ్ల ప్రేమకు ప్రతిరూపమే రాఖీ బంధమని జెడ్పీటీసీ శశిరేఖ బాలు తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో అన్నదమ్ములకు అన్నాచెల్లెళ్లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు యువకులు, సోదర సోదరీ భావంతో నడవాలని సర్పంచ్ పెరికిటి వెంకట్రాంరెడ్డి తెలిపారు.గురువారం మండల పరిధిలోని గాదిర్యాల్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు,యువకులు పెద్ద సంఖ్యలోపాల్గొని ఒకరికి ఒకరు రాఖీ కట్టుకొని నేను నీకు రక్షా నువ్వు నాకు రక్ష అని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గ్రామస్తులు విద్యార్థినీ, విద్యార్థులు మన సాంస్కృతి సాంప్రదాయాలను పాటించి ధర్మరక్షణకై కంకణం కట్టుకోవాలని తెలిపారు. నేను నీకు రక్ష మనం అందరం దేశానికి ధర్మానికి రక్ష అని అన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గండిటి చంద్రయ్య,దేవనొల్ల హన్మయ్య, లక్ష్మీ కాంత్ రెడ్డి,గోపాల్ రెడ్డి,నీరటి కృష్ణయ్య,శీలం హన్మయ్య ఆంజనేయులు,దేవనోల్ల కృష్ణయ్య, యాటకర్ల బుడ్డయ్య,బి సురేష్, నీరటి గోపాల్, నీరటి శ్రీనివాసులు,బద్దులకనకయ్య, ఆనంద్, పాల్గొన్నారు.



అంటరానితనం నిర్మూలనకే పౌర హక్కుల దినం



నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పౌర హక్కుల దినం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల గిర్దవర్ సాదక్ పాషా పోలీస్ సిబ్బంది ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గ్రామాలల్లో నేటికీ అంటరానితనం వివక్ష కొనసాగుతుందన్నారు. దళితులను దేవాలయ ప్రవేశాలు చేయకుండా అడ్డుకుంటున్నారన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతినెల చివరన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తారని తెలిపారు. గ్రామాలల్లో ఒకరికొకరు కలిసి ఉండాలని సూచించారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి బసిరెడ్డి శ్రీనివాసులు కురుమూర్తి గౌడ్ పెంటయ్య శ్రీనివాసులు వెంకటయ్య, పలువురు పాల్గొన్నారు.

ఉద్యోగస్తులకు బదిలీ తప్పదు : ఏజీఎం అనిల్ కుమార్



నవ తెలంగాణ -మిడ్జిల్

ఉద్యోగస్తులకు బదిలీ తప్పదని ఉద్యోగంలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేస్తే స్థిర స్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని ఎస్‌బీఐ ఏజీఎం అనిల్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఎస్‌బీఐ లో ఎడ్ క్యాషియర్ గా విధులు నిర్వహిస్తూ గురువారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వెంకటయ్య 34 సంవత్సరాలు నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌గర్ జిల్లాలలో ఎస్‌బీఐ లో క్యాషియర్ గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చేస్తున్నారని తెలిపారు. ఉద్యోగస్తులు అందరికీ కూడా ఉద్యోగంలో చేరినప్పుడే పదవి విరమణ తేదీ కూడా రికార్డులో రాసి పెడతారని తెలిపారు. ఉమ్మడి ఇన్ని జిల్లాలో వెంకటయ్య సేవలు మరువలేనివని ఎంతోమంది పేదలకు ప్రేమతో కోపం లేకుండా సమాధానం చెప్పే వారిని కొనియాడారు. బ్యాంకుకు వచ్చే కస్టమర్లను బ్యాంకు సిబ్బంది చాలా ఆప్యాయతగా పలకరించాలని తెలిపారు. ఉద్యోగం విరమణ చేసిన కూడా వెంకటయ్య సేవలు బ్యాంకు సిబ్బంది కానీ ప్రజలు కానీ మర్చిపోలేరని తెలిపారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు ఎంత పని చేసినాము అని ముఖ్యం కాదు కానీ ఎంతమందికి సేవ చేశాం అనేది ముఖ్యమని తెలిపారు. బ్యాంకులలో కొన్ని ఒడిదుడుకులు ఉన్న ప్రజలతో కలిసిపోయే వ్యక్తి వెంకటయ్య అని పేర్కొన్నారు. అనంతరం వెంకటయ్య గ్రామస్తులు మిడ్జిల్ బ్యాంకు సిబ్బంది కుటుంబ సభ్యులు శాలువ పూలమాలతో వెంకటయ్య బచ్చమలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్ శారద, సిబ్బంది శ్రీరామకృష్ణ ,రాంబాబు, రవి ,విశ్వం, అంబాచారి, గ్రామస్తులుపాల్గొన్నారు.

టిఆర్ఎస్ ప్రభుత్వం పై తిరగబడదాం తరిమికొడదాం

- కాంగ్రెస్ పార్టీ నాయకులు
- అశోక్ టాకీస్ చౌరస్తా నుంచి ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వరకు ప్రతి షాపు లో కరపత్ర ప్రచారం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజలు తిరగబడతాం తరిమికొడదామని కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు గురువారం మహబూబ్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తిరగబడదాం తరిమికొడదాం కార్యక్రమం అశోక్ టాకీస్ చౌరస్తా నుంచి ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వరకు ప్రతి షాప్ లో కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 9 సంవత్సరాలుగా పాలన సాగిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ప్రజా హక్కులను ప్రశ్నించే గొంతులను అణచివేస్తూ నియంత్రణ కొనసాగిస్తుందన్నారు. ఈ నియోజకవర్గంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ అనేకమంది పౌరులను ఇబ్బంది పెట్టిస్తున్నారని వారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబెందుల కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్,డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి,జిల్లా మహిళా అధ్యక్షురాలు వసంత , జిల్లా మాజీ అధ్యక్షురాలు అనిత, జిల్లా ఎస్ఎస్సి అధ్యక్షులు సాయి బాబా, మైనార్టీ స్టేట్ సెక్రెటరీ ఫయాం, మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఫయాజ్, మైనారిటీ అసెంబ్లీ ప్రెసిడెంట్ ఫక్రు, ప్రెసిడెంట్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ప్రధాన రోడ్డు పై అడ్డముగా ఉన్నటువంటి లైను మార్చడం, స్తంభాలు పాతడము, మరియు 11 కె.వీ లైన్ , లైన్ కు ఉన్నటువంటి గృహ, వ్యాపార మరియు పరిశ్రమల వైర్లను కొత్తగా లాగినటువంటి వైర్ లకు కలపడం లాంటి పనులు చేపట్టనున్న నేపధ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. పట్టణ ప్రజలు ఇందుకు సహకరించాలని టీఎస్ ఎస్పీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ తులసి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాన్‌గల్ రోడ్ లోని ఫరీద్ రైస్ మిల్ నుండి చౌడేశ్వరి దేవాలయం వరకు పనుల్లు కొనసాగుతాయని తెలిపారు. అందువలన పానగల్ రోడ్,చౌడేశ్వరి టెంపుల్ సైడ్, స్మశాన వాటిక, పీర్లగుట్ట ఏరియా లో విద్యుత్ సరఫరాలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కనుక ఆయా ఏరియాలోని గృహ, వ్యాపార, పరిశ్రమలకు సంబంధించిన వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఊహించని జనరా(ఖీ)సీ

- బస్టాండ్లు, బస్సుల్లో కిక్కిరిసిన జనం
- లక్కీడ్రా కానుకకు అపూర్వ స్పందన
- టార్గెట్‌ను పెంచుతూ ఉద్యోగుల సేవలు



నవ తెలంగాణ- వనపర్తి

అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి పండుగ. శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమిని పురష్కరించుకొని 'రాఖీ' పండుగను మహిళలు తమ సోదరులకు బంధనాన్ని కట్టి తమ పేగుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆత్మీయతను, అనురాగాన్ని పంచుకుంటారు. ఈ పండుగ నేపథ్యంలో కనీవినీ ఎరుగని రీతిలో జిల్లాలోని ప్రయాణికుల నుంచి ఆర్టీసీకి ఊహించని స్పందన లభిస్తోందని అధికారులు చెబుతున్నారు. అన్నదమ్ముళ్లకు రాఖీలు కట్టాలనే తాపత్రయంతో సుదూర ప్రాంతాల నుంచి తమ సొంత ఊర్లకు బయలుదేరిన ప్రయాణికులతో బస్టాండ్లు, బస్సులు కిక్కిరిసిపోయాయి. తీవ్రమైన ఎండలకు ఉక్కపోతలనూ లెక్కచేయక చిన్నారులతో కలిసి బస్సుల్లో బయలుదేరి వెళ్లడం విశేషం.



ప్రయాణికుల సేవలో డిపో రికార్డు

మహబూబ్‌నగర్ రీజియన్ పరిధిలో పని చేసే వనపర్తి డిపోలో ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలన్నీ కలిసి 110 బస్సులున్నాయి. ప్రతిరోజూ 40 వేల కిలోమీటర్లు తిరిగి ఆర్టీసీ డిపోకు ఆదాయాన్ని సమకూర్చాల్సి ఉంది. అయితే టార్గెట్‌ను మించి వనపర్తి డిపో పరిధిలోని ఆర్టీసీ ఉద్యోగులు తమ లక్ష్యాన్ని చేధించడంతో పాటు డిపోకు అధిక ఆదాయాన్ని తెస్తున్నారు. అందుకు పండుగలు, ప్రత్యేక దినాలను వేదికగా వినియోగించుకుంటూ ప్రయాణికులకు అందుబాటులో ఉండేలా సేవల ందిస్తున్నారు. గతంలో ఎప్పుడూ నష్టాల్లో ఉండే వనపర్తి డిపోను గత యేడాది, దసరా, దీపావళి సందర్భంగా ఉమ్మడి జిల్లాలోనే అధిక ఆదాయం సమకూర్చి డిపోను లాభాల బాటలో నిలబెట్టారు. ఆ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌లు తీసుకొస్తున్న కొత్త పాలసీలు కూడా కారణమయ్యాయి. రాఖీ పండుగ సందర్భంగా రోజుకు 43 వేల కిలోమీటర్లు టార్గెట్ పెట్టుకున్నట్లు సమాచారం. అయితే 30వ తేదీన ఒక్కరోజే డిపోకు రూ.25 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిసింది. ఈ పండుగ సందర్భంగా కోటిపైనే ఆదాయం పొందాలనే లక్ష్యంతో టార్గెట్‌ను పెంచుకొని పని చేస్తున్నట్లు ఆర్టీసీ ఉద్యోగులు చర్చించుకోవడం గమనార్హం.

లక్కీ డ్రాకు మహిళల నుంచి అపూర్వ స్పందన

రాఖీ పండుగను పురష్కరించుకొని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్, ఆ సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌లు ప్రత్యేకంగా తీసుకొచ్చిన రాఖీ స్పెషల్ లక్కీడ్రాకు మహిళల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఆగస్టు 30, 31 తేదీల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికుల కోసం లక్కీడ్రాను స్కీంను ప్రవేశపెట్టారు. ఈ స్కీం కోసం ప్రతి బస్టాండులో ఒక లక్కీడ్రా టికెట్టు బాక్సును అధికారులు ఏర్పాటు చేశారు. మహిళలు బస్సు దిగాక బస్టాండులో ఏర్పాటు చేసిన బాక్సును వెతుక్కొని మరీ తమ టికెట్టుపై పేరు, సెల్ నెంబర్లు రాసి అందులో వేస్తున్నారు. ఈ లక్కీడ్రాలో ప్రతి రీజియన్ పరిధిలో ముగ్గురు విజేతలను ప్రకటించి స్పెషల్ బహుమతులు అందజేయనున్న విషయం పాఠకులకు తెలిసిందే.



నేటి నుంచి దశాలవారి ఆందోళనలు

- బీజేపీ ప్రభుత్వ అధిక ధరలు నిరుద్యోగం విధానాలపై ఆందోళనలు
- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే
- మతోన్మాదులకు మాట్లాడే హక్కు లేదు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ -వనపర్తి

బీజేపీ ప్రభుత్వ అధిక ధరలు నిరుద్యోగ విధానాలపై సెప్టెంబర్ 1 నుంచి దశాలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ సమావేశం జీ ఎస్ గోపి అధ్యక్షతన గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రోజురోజుకు ధరలను పెంచుతూ సామాన్య పేద ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మతోన్మాద విధానాలను అవలంబిస్తుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో మహిళల పట్ల అరాచకాలకు హింసకు పాల్పడుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దశల వారి పోరాటానికి పిలుపునిచ్చిందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా మునుగోడు ఎన్నికల సందర్భంగా కమ్యూనిస్టుల ఓటు బ్యాంకును వాడుకొని ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఏకపక్షంగా అభ్యర్థులను కేటాయించి మిత్రద్రోహానికి పాల్పడిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేననిఆయన తెలిపారు. మతోన్మాద బీజేపీ పార్టీకి మాట్లాడే హక్కు లేదన్నారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాలను జిల్లాలో సెప్టెంబర్ 10 నుండి 17 వరకు పెద్ద ఎత్తున సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపడతారని చెప్పారు. అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి, జి ఎస్ గోపి, మేకల ఆంజనేయులు, లక్ష్మి, జిల్లా నాయకులు దేవేందర్, ఏం రాజు, ఎం కృష్ణయ్య, బాల్య నాయక్, ఎస్ రాజు, రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ



నవతెలంగాణ -వనపర్తి

రక్షాబంధన్ సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టరు తేజస్ నందలాల్ పవార్ కు, జిల్లా ఎస్పి రక్షిత కృష్ణ మూర్తికి బ్రహ్మకుమారీలు గురువారం రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డికి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, జిల్లా అడిషనల్ ఎస్పీతో పాటు పలువురు అధికారులకు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జిల్లా కలెక్టర్ కు పలువురు విద్యార్థినులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

మదనాపురం : మదనాపురం పట్టణంతో పాటు దుప్పల్లి, అజ్జకొలు,దంతనూర్,శంకరమ్మ పేట,కోన్నూర్, కొత్తపల్లి తదితర గ్రామాల్లో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాఖీ దుకాణాలు ప్రజలతో కిక్కిరిసి పోయాయి.

మదనాపురం/కొత్తకోట : కొత్తకోట మండల కేంద్రంతో పాటు కానాయ పల్లె, ముమ్మళ్ళ పల్లె,





నిర్వేన్, రాణిపేట, అమడబాకుల, పాలెం తదితర గ్రామాల్లో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రేమానురాగాలకు ప్రతీకగా ప్రతి ఏటా వచ్చే ఈ వేడుకలను అన్నా చెల్లెళ్లు,అక్కా తమ్ముళ్లు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. స్వీట్లను తినిపించుకుని రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ మరియు పరిసర గ్రామాలలో ప్రజలు రాఖీ పౌర్ణమి ఘనంగా నిర్వహించుకున్నారు .ఈ సందర్భంగా మహిళలు వారి అన్నలకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అన్నా చెల్లెలు అనుబంధానికి మమతానురాగాలకు చాటి చెప్పేది ఈ రాఖీ పండుగ.

క్రమబద్ధీకరిస్తేనే విధుల్లో చేరుతాం

నవ తెలంగాణ -వనపర్తి

తమ ఉద్యోగాలను క్రమబద్దీకరిస్తేనే విధుల్లో చేరుతామని జిల్లా వైద్య అధికారి రవి శంకర్ నాయక్ కు రెండవ ఏఎన్ఎంలు స్పష్టం చేశారు. డిఎం అండ్ హెచ్ ఓ గురువారం ఏఎన్ఎంల సమ్మె శిబిరాన్ని సందర్శించారు. వారి డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన వారు కోరికలను వివరించారు. కొందరు 20 ఏళ్లుగా, మరికొందరు 16 ఏళ్లుగా పనిచేస్తున్నారని రెగ్యులర్ అవుతుందని ఆశతో ఉన్నామన్నారు. రాష్ట్రంలో ఐదు వేలకు పైగా



రెండవ ఏఎన్ఎములు ఉండగా సుమారు 2000 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వేశారని దీని వల్ల న్యాయం జరగదు అన్నారు. పరీక్షలు రాసే పరిస్థితి కూడా తమకు లేదన్నారు. నోటిఫికేషన్ రద్దుచేసి అందరిని ఉద్యోగాలను గ్రామద్దీకరించాలని, పనిచేస్తున్న చోటే కొనసా గించాలని కోరారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఇదే విషయాలను లిఖితపూర్వకంగా ఇవ్వాలని జిల్లా వైద్యాధికారి వారికి సూచించగా, వారు రాసి ఇచ్చారు.

టీకాలు వేయాలని శిబిరం వద్దకు..

వనపర్తి సమ్మె శిబిరం వద్దకు గురువారం కొందరు పిల్లలను తీసుకొని వచ్చారని ఏఎన్ఎంలు తెలిపారు. సేవలు ఆగిపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందికి ఇది ఉదాహరణ అని వారు చెప్పారు. ప్రభుత్వం పట్టింపులకు పోకుండా ఉద్యోగాలను క్రమబద్ధీకరించి ఆగిపోయిన సేవలను పునరుద్ధరించాలని కోరారు.

మూడు జిల్లాల కలయికతో 'మక్తల్ '



నవతెలంగాణ- ఆత్మకూర్

మక్తల్ పేరు 800 సంవత్సరాల క్రితం మగత (మక్తల్) కాకతీయ రాజులు పాలన సాగించిన చరిత్ర ద్వారా తెలుస్తున్నది, అట్టి మగత రాజ్యమే నేడు మక్తల్ గా మారినది. నియోజకవర్గానికి హద్దులు. తూర్పు., దేవరకద్ర నియోజకవర్గం, పడమర., కర్ణాటక రాష్ట్రం., ఉత్తరం., నారాయణపేట నియోజకవర్గం, దక్షిణం., గద్వాల నియోజకవర్గ కలవు. ఈ నియోజకవర్గంలో నుండి హైదరాబాద్ రాయచూరు ప్రధాన రహదారి 167 దారి ఈ నియోజకవర్గం కూడా వెళుతున్నది. అదే విధంగా ఇటీవల దేవరకద్ర నుంచి మక్తల్ పట్టణాలకు రైల్వే మార్గాన్ని నిర్మాణం అయినది. ఇట్టి నియోజకవర్గ 2007లో నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా అమరచింత నియోజకవర్గ రద్దయినది, అందులోని నర్వ, ఆత్మకూరు ,అమర చింత , మండలాలు మక్తల్ నియోజకవర్గం వర్గంలో కలిపినారు.ఈ నియోజకవర్గ మూడు జిల్లాలతో కలిసి ఉన్నది, మక్తల్, మాగనూర్, నర్వ, ఊట్కూర్, నారా యణపేట జిల్లాలో, ఆత్మకూర్, అమరచింత, వనపర్తి జిల్లాలో కలవు. ఈ నియోజకవర్గంలో గతంలో ఓటింగ్ శాతం 2014 లో 67.59 శాతం 2018లో 77.64శాతం నమోదు అయినది. నియోజకవర్గంలో 1957లో బోనప్ప ,1962,67,72, కళ్యాణి రామచంద్రరావు 1967లో కళ్యాణి , 1978లో నర్సింలు, 1983లో నర్సింలు నాయుడు, 1985 ,1989లో చిట్టెం నర్సిరెడ్డి, 1994 ఎల్లారెడ్డి, 2004లో చిట్టెం నర్సిరెడ్డి, 2005 ఉప ఎన్నికల్లో రామ్మోహన్‌రెడ్డి, అదేవిధంగా 2009లో కే దయాకర్ రెడ్డి, గెలుస్తుందారు. 2014 ,2018లోచిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపొంది పరిపాలన కొనసాగిస్తున్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవ తెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని బునియాదిపురం గ్రామంలో ఈరపాగ బాలకిష్టయ్య పెరాలసిస్, వచ్చి గత కోన్ని రోజుల నుంచి ఇబ్బంది పడుతున్న నిరుపేద కుటుంబం గురించి విషయం తెలుసుకొని, బునియాదిపురం గ్రామ మాజీ సర్పంచ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ రు మేఘారెడ్డి రి దృష్టికి తీసుకువెల్లగా, మానవతా హృదయంతో స్పందించిన వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డి రు బాధితులుజి ఈరపాగ బాలకిష్టయ్యకు 5000/-(ఐదువేలు రూపాయలను నేడు గ్రామ యువకుల ద్వారా అందచేయించారు.మేఘారెడ్డి ఆపద సమయంలో తమకు చేసిన ఈ సహాయానికి గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్, మరియు బాధిత కుటుంబాలతో పాటుగా, గ్రామ యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్, గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్, గ్రామ అధ్యక్షుడు నాగన్న, గ్రామయూత్ అధ్యక్షుడు బొగ్గుల సురేష్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు నాగన్న, సింగిల్ విండో డైరెక్టర్ అచ్చన్న నాయుడు, కృష్ణయ్య గౌడు, లక్ష్మణ్ యాదవ్, ఆంజనేయులు, రాముడు, బుచ్చిబాబు సాగర్, పట్నం రాముడు, బుచ్చిబాబు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

రేవల్లి : రేవల్లి మండలం శానాయపల్లి గ్రామానికి చెందిన ఎత్తపు కృష్ణయ్య (65) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్నన వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి ఆదేశాల మేరకు, జడ్పీటీసీ భీమయ్య, సర్పంచ్ లక్ష్మి, బీఆర్ఎస్ నేతలు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5000 వేలు ఆర్థిక సహాయం అందజేసి, ప్రభుత్వపరంగా అన్నివిధాల ఆదు కుంటామని హామీ ఇచ్చారు.

గ్యాస్ సబ్సిడీలో పుదుచ్చేరిని ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ- వనపర్తి

పుదుచ్చేరి ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ పై రూ.లు 300 సబ్సిడీ భరించేందుకు నిర్ణయించిందని, దాన్ని ఆదర్శంగా తీసుకొని ధనిక తెలంగాణ ప్రభుత్వం రూ.లు 500 సబ్సిడీ ఇవ్వాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కేతేపల్లి మాజీ సర్పంచ్ పి కళావతమ్మ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కేంద్రం ఉజ్వల సిలిండర్కురూ.లు 400, దీపం సిలిండర్కు రూ.లు 200 తగ్గించిందన్నారు.2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిలిండర్ రూ.లు 425ఉండేదని, 9 ఏళ్ల పాలనలో బిజెపి ప్రభుత్వం రూ.లు 1200 కు పెంచి, ఇప్పుడు 200 తగ్గించి గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. సిలిండర్ ధర పెరిగి పేద, మధ్యతరగతి మహిళలు కష్టాలు పడుతున్నారని, బీజెపి కి గుణపాఠం తప్పదన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే బీరం జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో బీఆర్ ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ వీపనగండ్ల ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తిరిగి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా, తూముకుంట సింగిల్ విండో డైరెక్టర్ సుధాకర్ రెడ్డి సర్పంచులు విజయ్ కుమార్ రామేశ్వరరావు, నాయకులు కరుణాకర్ రెడ్డి, వెంకటయ్య, మోహన్ గౌడ్, రజాక్ ఏటూరు కురుమయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

సైబర్ క్రైమ్‌పై పోరాడేందుకు సైబర్ వారియర్స్ ఏర్పాటు



నవతెలంగాణ- వనపర్తి

సైబర్ నేరాలపై పోరాడేందుకు వనపర్తి అన్ని పోలీస్ స్టేషన్లలో 'సైబర్ వారియర్స్' అధికారులను ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి వెల్లడించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో సైబర్ వారియర్స్ అధికారులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని ఎస్పీ గురువారం ప్రారంభించారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు వనపర్తి జిల్లాలో ఉన్న పోలీస్ స్టేషన్లలో 'సైబర్ వారియర్స్'కు శిక్షణ ఇచ్చారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలను అరికట్టడానికి మరియు దర్యాప్తు చేయడానికి, అలాగే ప్రజలకు అవగాహన కల్పించడానికి 'సైబర్ వారియర్స్'గా వ్యవహరించడానికి ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఇద్దరు పోలీసు సిబ్బందికి శిక్షణను అందించడానికి కొత్తగా చొరవ చూపామని జిల్లా ఎస్పీ తెలిపారు. పెరుగుతున్న సైబర్ నేరాలను దృష్టిలో ఉంచుకుని వనపర్తి పోలీసులు కొత్త ప్రయత్నానికి శ్రీకారం చుట్టామన్నారు. మానవ జీవితం డిజిటల్‌గా మారుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయన్నారు. మారుమూల గ్రామాలకు కూడా 5జీ మొబైల్ సేవలను విస్తరింపజేసినందున ప్రపంచంలోని ఏ ప్రాంతం నుంచైనా సైబర్ నేరాలు జరుగుతాయని ఎస్పీ చెప్పారు. సైబర్ నేరాలను అరికట్టడంలో, అటువంటి నేరాలపై సమర్ధవంతమైన పరిశోధనలు నిర్వహించడంలో 'సైబర్ వారియర్స్' కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని పోలీస్ స్టేషన్ల రోజువారీ పనితీరు కోసం ఇప్పటికే 17 ఫంక్షనల్ వర్టికల్స్ ఉన్నాయని తెలిపారు. సైబర్ నేరాలు ఇప్పుడు పోలీసు పనితీరును అంచనా వేయడానికి 18వ ఫంక్షనల్ వర్టికల్‌గా మారనున్నాయి. సైబర్ నేరాలు సంప్రదాయ నేరాలకు భిన్నంగా ఉంటాయని, కాబట్టి సైబర్ నేరాలను అరికట్టడమే కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు నేరాలపై దర్యాప్తు చేసేందుకు సైబర్ వారియర్‌లకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని ఎస్పీ తెలిపారు. జరిగే ప్రతి నేరానికి సైబర్ సంబంధిత భాగాలు ఉంటాయని, సంప్రదాయ నేరాలను పరిశోధించే పోలీసు అధికారులకు 'సైబర్ వారియర్స్' సహాయం చేస్తే, దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు రోజురోజుకు ఆధునిక సాంకేతికతలను ఉపయోగిస్తున్నారని, సైబర్ నేరాలను పరిష్కరించడానికి పోలీసులు కూడా సరికొత్త సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సెల్ ఇన్చార్జ్ డిఎస్పి, ఉమా మహేశ్వర రావు, సిఐ, శ్రీను మరియు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో ఎస్సైలు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

మహిళ సమాఖ్య సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ - రేవల్లి

గోపాల్ పేట్ మండల కేంద్రంలో మహిళ సమాఖ్య సర్వసభ్య సమావేశంలో మహిళా సమాఖ్య ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆర్థిక సంవత్సరం 2022 23 మండల సమక్షంలో చేస్తున్న కార్యక్రమాలపై జనరల్ బాడి సమావేశం చేశారు. సమావేశంలో గ్రామాల అభివృద్ధిపై తీర్మానించామని జడ్పీటీసీ మంద భార్గవి తెలిపారు. . ఈ కార్యక్రమంలో డిపిఎం భాష నాయక్, ఎంపీపీ సంధ్య, తిరుపతయ్య, యాదవ్, కోటీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మర్రి జనార్దన్ రెడ్డిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలి : కాంగ్రెస్



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యువజన సంఘ నాయకులు తులసి రాజు మాట్లాడుతూ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీల నాయకులను కాల్చిపాడేస్తామనడం పై చట్ట ప్రకారం తగు చర్య తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరమేష్, మాజీ మండలాధ్యక్షులు రహమతుల్లా, ఈర్లదిన్నె శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మదనాపురం/కొత్తకోట : నాగర్ కర్నూల్ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని కొత్తకోట మండల పోలీస్ స్టేషన్లో దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి రాఘవేంద్ర గౌడ్ అధ్వర్యంలో నాయకులు పిర్యాదులు చేశారు.తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు పిర్యాదు ఇచ్చిన నాయకులు విలేఖరులతో మాట్లాడారు.కాంగ్రెసోళ్లను తిరగనివ్వనని కనిపిస్తే కాల్చి పాడేస్తనని మాట్లాడిన మర్రి జనార్ధన్ రెడ్డి ప్రజాస్వామ్య దేశంలో విర్రవీగుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.అలాంటి వారిపై ఖచ్చితంగా చర్యలు చేపడితెనే ప్రజలకు సుభిక్షంగా స్వేచ్చ దొరుకుతుందని వెల్లడించారు.కార్యక్రమంలో ఫిషర్మన్ రాష్ట్ర కార్యదర్శి మహేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని ప్రవీణ్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మోహన్ నాయక్,నాయకులు మంగరాయి శివ, రవీందర్ రెడ్డి,అశోక్,రాము, శివ, అస్లాం,అక్కి జనార్దన్, తదితరులు ఉన్నారు.

ఓటరు నమోదుపై ఇంటింటి సర్వే

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామంలో గురువారం నాడు ఓటరు నమోదుపై ఇంటింటి సర్వేను బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు శాంత మూర్తి అధ్వర్యంలో నాయకులు చేపట్టారు.దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల జడ్పీటిసి కృష్ణయ్య యాదవ్ సూచనలతో గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించి పలు అంశాలపై వివరించారు.ఏవైనా తప్పులు ఉంటే సరి చేసుకోవాలని వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు చంద్ర శేఖర్, బోయిని రాజు, అంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- పెబ్బేరు

మండల పరిధిలోని కొత్త సూగూర్ గ్రామానికి చెందిన కేశపాక బతుకమ్మ గురువారం అకాల మృతిచేందారు. విషయాన్ని స్థానిక నేత ప్రమోద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మానవ దృక్పథంతో 5000/-ఐదు వేల రూపాయలు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఇవ్వడ ఇట్టి సహాయాన్ని గ్రామ సర్పంచ్ జూదం వెంకటేష్ ఆధ్వర్యంలో మృతురాలి కుమారుడు కేశపాగ హనుమంతుకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అధ్యక్షుడు గార్దుల రాంబాబు, బత్తిని జయన్న, శ్యాం ప్రసాద్, ఫక్రుద్దీన్, మధు, డీలర్ వెంకటయ్య, వెంకటయ్య శీలన్న, ముంత రాజు, గార్దుల బీచుపల్లి, కేశపాగ శీలన్న కుక్కన్న, జూదం గోవిందు పాల్గొన్నారు




తిమ్మాజిపేటలో అన్నకు రాఖీ కడుతున్న చెల్లి

ఘనంగా పద్మశాలిల రాఖీ పౌర్ణమి

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

43వ నూలు పూర్ణిమ సందర్భంగా గురువారం అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో ఉదయం 8గంటలకు గాయత్రి ధారణ చేశారు. తర్వాత 12గంటలకు నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఈ సంవత్సరంలో జరిగిన అభివృద్ధి గురించి తెలిపారు. పద్మశాలి కుల బాంధవులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోట కిషోర్, కోశాధికారి బోడ రవీందర్, ఉపాధ్యక్షులు మ్యాకల సత్యనారాయణ, గంజి సుధాకర్, కార్యదర్శి గుర్రం మల్లికార్జున్, ఎల్లికంటి కృష్ణయ్య, పులిజాల రమేష్,



వనం పర్వతాలు, దాసుపత్రి శకుంతల పాల్గొన్నారు.

విచ్చలవిడిగా 'ఇసుక డంపులు'

- పట్టించుకుని పోలీసు, రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ-అచ్చంపేట

దుందుభి నది పరివాహక ప్రాంతాలలో సమీపంలోని పంట పొలాలలో కొందరు ఇసుక వ్యాపారులు అక్రమంగా విచ్చలవిడిగా ఇసుక డంపులు నిలువ చేశారు. ఇసుక వ్యాపారులు ఇక్కడి నుంచి ఇంటి నిర్మాణాల కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పట్టించుకోవలసిన రెవెన్యూ శాఖ అధికారులు, పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించడంలో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉప్పునుంతల మండల పరిధిలోని దుందుభి నది సమీప గ్రామాల పంట పొలాలలో ఎక్కడబడితే అక్కడ వందల ట్రాక్టర్ల విలువ చేసే ఇసుక డంపులు నిల్వ చేశారు. లక్ష్మాపూర్ , పెద్దాపూర్ , ముల్గర, సదగోడు, తిరుమలాపూర్, ఉల్పర, దాసర్లపల్లి, చింతపల్లి గ్రామాల పరిధిలో రైతుల పొలాల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక డంపులు నిల్వ చేశారు. దుందుభి నది నుంచి ఇసుక తరలించవద్దని అచ్చంపేటకు చెందిన న్యాయవాది కొయ్యల శ్రీనివాసులు హైకోర్టులో పిటిషన్





దాఖలు చేశారు. స్పందించిన హైకోర్టు దుందుభి నదిలో ఇసుక తరలించవద్దని ఆర్డర్ ఇచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని, కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తున్నారని న్యాయవాది శ్రీనివాసులు నవ తెలంగాణకు తెలిపారు. దుందుభి లో విచ్చలవిడిగా ఇసుక తరలించడం వల్ల సమీప రైతుల పంట పొలాలలో బోర్లు ఎండిపోతున్నాయని పరివాహక ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి సంపద ఇసుక పోలీసులకు రెవెన్యూ , అధికారులకు, ఇసుక వ్యాపారులకు కాసులు కురిపిస్తున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. రోడ్డు వెంట ప్రయాణం చేస్తున్న వ్యక్తులకు ఎక్కడబడితే అక్కడ నిలువ చేసిన ఇసుక డంపులు కనిపిస్తున్నాయి. పోలీసులు, రెవెన్యూ అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులను సీజ్ చేయాలని, అక్రమ ఇసుక రవాణా నిలుపుదల చేయాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు



నవతెలంగాణ-కొల్లాపూర్

నియోజకవర్గంలో అధికార పార్టీ చేస్తున్న ఆగడాలకు విసిగి వేసారిన వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు జూపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. గురువారం కొల్లాపూర్ మండల పరిధిలోని యన్మన్ బెట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్, అభిలాష్ రావు అనుచరులు భారీ ఎత్తున గ్రామం నుంచి ర్యాలీగా బయలుదేరి కొల్లాపూర్ పట్టణంలోని జూపల్లి కాంపు కార్యాలయానికి చేరుకొని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాలుగా అభివృద్ధిని మరిచి రాజకీయ కక్షలతో అరాచక పాలన సాగిస్తున్నారని, అధికారులను అడ్డం పెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తూ తమ పార్టీలో చేరాలని బెదిరింపులకు గురి చేస్తున్నారని అక్రమంగా దొడ్డి దారిన సంపాదించిన డబ్బులతో నాయకులను ప్రలోభాలకు గురి చేస్తూ కండువాలు వేస్తున్నారని ప్రజలు విజ్ఞతతో ఆలోచించి అరాచక పాలనకు దౌర్జన్యాలకు చరమగీతం పాడేందుకు కాంగ్రెస్‌లో చేరి ప్రజల పక్షాన నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ, యన్మన్ బెట్ల గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారు'..!



నవతెలంగాణ-అచ్చంపేట

స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అధికారాన్ని అడ్డుపెట్టుకొని శాంతి భద్రతలకు భంగం కల్పిస్తూ నల్లమల్లలో భయానక వాతావరణ సృష్టిస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరసయ్య యాదవ్, న్యాయవాది రాజేందర్‌లు ఆరోపించారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. 29న బోనాలు పోలీసుల బందోబస్తులో ప్రశాంతంగా నిర్వహించారు. కానీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఘర్షణ వాతావరణం సృష్టిస్తున్నారని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వంశీకృష్ణపైన ఎమ్మెల్యే అనుచిత వాఖ్యలు చేయడం తగదన్నారు. గత 10ఏండ్లలో గుర్తుకురాని బీసీ జనాన్ని ఓట్ల కోసం బీసీ కమ్యూనిటీ హాల్, మైనార్టీ కమ్యూనిటీ హాల్స్ అంటూ శంకుస్థాపనలు చేయడం బీసీ ప్రజలు గమనించాలన్నారు. బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్త త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కంకణం కట్టుకోవాలని వారు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ హరిచంద్ర , మాజీ ఎంపీపీ రామనాథం, మాజీ ఎంపీటీసీ రాములు , కాంగ్రెస్ నాయకులు చందు, బాబు , వెంకటరమణ , ఎండి గౌస్ పాషా, లోకనాథం ఉన్నారు.

మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల పరిధిలోని తిప్పాపూర్ గ్రామ సమీపంలోని శ్రీశైలం హైవే రోడ్డుపై గురువారం యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు కుందేళ్ళ శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో మూడు రోజుల కింద వట్టే జానయ్య యాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాకు చెందిన వట్టే జానయ్య యాదవ్ ఎదుగుదలను చూసి ఓర్వలేక అదే జిల్లాకి చెందిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి అక్రమంగా 76 కేసులు పెట్టారన్నారు. మరి బీసీ బిడ్డ అయిన జానయ్య యాదవ్ చట్టసభలోకి వెళ్లకూడదా అని ప్రశ్నించారు. ఎన్నాళ్ళు అయినా రెడ్డిలు, దొరలే పాలించాలా ఈ రాష్ట్రానికి యాదవ బిడ్డలు ఎమ్మెల్యేలు కాకూడదా అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మంత్రి జగదీశ్వర్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారిని పార్టీ నుండి సస్పెండ్ చేసి, జానయ్య యాదవ్ పైన ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విన్నవించారు. కేసులు ఎత్తి వేయకుంటే రాష్ట్రంలోని అత్యధిక జనాభా కలిగిన యాదవులు, బీసీ బిడ్డలందరం పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్, అంజయ్య యాదవ్, గట్టయ్య యాదవ్, రమేష్ యాదవ్, శ్రీను, గొడుగు పర్వాతలు యాదవ్, దేనిష్ సతీష్ యాదవ్, గణేష్ యాదవ్, సాయినాథ్ యాదవ్, శివ యాదవ్ పాల్గొన్నారు.

వంశీకృష్ణపై అసత్య ఆరోపణలు సహించేది లేదు



నవతెలంగాణ-బల్మూరు

అచ్చంపేట కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణపై ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అసత్య ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ సహించేది లేదని మండల అధ్యక్షులు వెంకటరెడ్డి హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని పోలిశెట్టిపల్లి గ్రామంలో ప్రత్యేక కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల అచ్చంపేటలో నిర్వహించిన పోచమ్మ బోనాల సందర్భంగా అక్కడ మా నాయకుడు అయినా నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నల్లమల్ల ముద్దు బిడ్డ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ పైన అసత్య ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఓటమి భయంతో అసత్య ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఏ మండలం చూసిన మీరు చేసిన అభివృద్ధి ఏంలేదన్నారు. వంశీకృష్ణ గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే 100 పడకల ఆసుపత్రి మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మైలారం సర్పంచ్ శ్రీనివాసులు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాశయ్య, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ అశోక్ , గంట్ల సునీల్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్, ఎస్సీసెల్ మండలం ఉపాధ్యక్షుడు మల్లేష్, నాయకులు ఆకారపు పరమేష్, అంజి, ఆడిమయ్య, రమేష్, భీచయ్య, రెణయ్య, రాజేందర్, బాబు, శివ, పరమేష్, కుర్మయ్య, పర్వతాలు, అనిల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా..

- నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి



మహబూబ్‌నగర్ డెస్క్ : అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అతినారపు రఘు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాగర్‌కర్నూల్ జిల్లాను అత్యంత అభివృది చెందిన జిల్లాగా మార్చుకోవడం మన చేతుల్లోనే ఉందన్నారు. దానికి మనమంతా కలిసి ముందుకు వెళ్ళాలన్నారు. 2024 నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల కమిటీ నాగర్ కర్నూల్ జిల్లా నుంచి నన్ను ఎన్నుకుంటే జిల్లాను అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. జిల్లా అభివృద్ధిలో వెనకబడిందన్నారు. విద్య, వైద్యం ప్రజలకు అందించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే విద్య, వైద్యంపై పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్. సంగీత్ , బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ డి.అరవింద్ చారి, ప్రవీణ్ , లోకేష్, భరత్ , వెంకటేష్ పాల్గొన్నారు.

ఘనంగా 'రాఖీ' పండుగ

- గ్రామాలలో వెల్లివిరిసిన సోదర భావం

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

తల్లిదండ్రుల తర్వాత అంతటి ప్రాధాన్యత కలిగిన అనుబంధం అన్నా-చెల్లెలు, అక్క-తమ్ముడు మధ్య ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం రాఖీ పౌర్ణమి పురష్కరించుకుని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజుకు తన అక్క, చెల్లెళ్ల తన నివాసంలో రాఖీలు కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత తోబుట్టువుల బాధ్యతలు అన్ననే వ్యవహరించే సాంప్రదాయం కొనసాగుతుందన్నారు. అన్నా-చెల్లెలు, అక్క-తమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునేదే ఈ రాఖీ పండుగ అన్నారు. అదేవిధంగా కులమత అనే బేధం లేకుండా ముస్లీం మహిళ ఎమ్మెల్యేకు రాఖీ కట్టారు.

పెద్దకొత్తపల్లి : మానసీయ సంబంధాలను ప్రతిష్ట చేస్తూ, అన్నా చెల్లెల, అక్క తమ్ముళ్ల, ప్రేమానురాగాలను పంచడమే కాక ఆడపడుచులకు తామున్నామనే ధైర్యాన్ని ఇవ్వడమే రక్షాబంధన్ ఉద్దేశమని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తన పుట్టినరోజు సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి పెద్దకొత్తపల్లి



జడ్పీటీసీ బెట్టరి రేణుక నాగరాజు, నక్కలపల్లి సర్పంచ్ రాధా సుగుణాకర్ రెడ్డి రాఖీ కట్టి తమ ప్రేమను పంచారు. అన్నపై ప్రేమానురాగాలు పంచిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

తెలకపల్లి : మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో గురువారం రాఖీ పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. గురుకుల వసతి గృహాల్లోని విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటారు.



అదేవిధంగా అక్క చెల్లెలు తమ సోదరులకు రాఖీలు కట్టి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో ఉన్న ఆడపడుచులు మెట్టినిఇంటి నుంచి తమ పుట్టింటికి వచ్చి తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటారు. నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష అంటూ పుట్టింటివారు ఎల్లప్పుడూ తమకు రక్షణగా ఉండాలని కోరుతూ ఆత్మీయతను చాటుకున్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద జ్ఞానేశ్వర ఆరక్షిత బాలిక ఆశ్రమంలో గురువారం రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ జ్ఞానేశ్వర నందీశ్వర దేవాలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి చిన్నారులకు రక్ష బంధన విశిష్టతను తెలిపారు. ఒకానొక సమయంలో ద్రౌపతి శ్రీకృష్ణునికి కట్టిన



రక్షతో ఆపద సమయంలో ఆమెను కాపాడిన తీరును వివరించాడు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ రామానంద , సహాయ పూజారి జయంత్ కుమార్, ఆశ్రమ బాలికలు పాల్గొన్నారు.

బల్మూరు : మండలంలోని ఆయా గ్రామాలలో రాఖీ పౌర్ణమి సందర్భంగా గురువారం రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా ఇతర గ్రామాల నుండి పట్టణాల నుండి తమ సొంత ఊర్లకు వచ్చి అన్నయ్య, తమ్ముళ్లకు రాఖీలు కట్టడంతో ఆయా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొన్నది.

తిమ్మాజిపేట : తమ సోదరులకు అక్కా, చెల్లెలు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమీ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. గతంలో ఎప్పుడైనా ఒకేరోజు జరుపుకునే రాఖీ పౌర్ణమి దినోత్సవం ఈ ఏడాది మాత్రం బుధవారం, గురువారం రెండు రోజులుగా మహిళలు రాఖీ పౌర్ణమి ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మహిళలు మండల కేంద్రం తిమ్మాజీపేటతో పాటు గ్రామాలకు వెళ్లి తమ సోదరులకు ఇష్టమైన రాఖీలు తీసుకోచ్చి అక్కా, చెల్లెళ్ళు రాఖీలు కట్టి ఆశీర్వదించారు. మెట్టి నింటి నుండి పుట్టింటికి తమ తమ ఇళ్లకు ఆడపడుచులు తరళి రావడంతో కుటుంబం కలకలలాడింది. సోదరులకు రాఖీలు కట్టిన అక్క చెల్లెలు మిఠాయిలు తినిపించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఇతర గ్రామాల నుంచి తమ సొంత గ్రామాలకు తరలిరావడంతో గ్రామాల్లో సంతోషకమైన వాతావరణం నెలకొంది. రాఖీలు కట్టేందుకు తమ స్వగ్రామాలకు రావడంతో ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసీ బస్సులు ప్రయాణికులతో కిటకిటలాడాయి.

ఉప్పునుంతల : రక్షాబంధన్ సందర్భంగా ఉప్పునుంతల ఎస్సై గురుస్వామి మద్దెల మనోహర్, సతీమణి సునందన దంపతులకు శ్రీజ, మయూరి రాఖీ కట్టారు. ఈ బంధం నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఎస్సై కోరారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదినం

నవ తెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం హర్ష అన్న యువసేన తాలూకా నాయకులు రవి నాయక్, మండల బీఆర్ఎస్ ప్రతినిధుల, నాయకుల ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 44వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరై డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. పలువురు నాయకులు ఆయనను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై ఇంతటి ప్రేమ, అభిమానాలను చూపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల బాలికలకు స్వీట్లు, అరటి పండ్లను పంపిణీ చేశారు. ఏ విధంగా మారెడమాన్ దిన్నే గ్రామంలో జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీర్యం హర్షవర్ధన్ రెడ్డి జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హర్ష అన్న యువసేన తాలూక నాయకులు రవి నాయక్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు పిల్లి గుంట నాగరాజు, ఎంపీటీసీలు బెట్టరి రేణుక నాగరాజు, ప్రతాపరెడ్డి, రామచంద్ర య్య, ఆంజనేయులు, వెంకటస్వామి, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి , రామ్ లాల్ నాయ క్, రాధా సుగుణ రెడ్డి, భాగ్యమ్మ కురుమయ్య, కృష్ణవేణి రాములు, కొత్తపేట సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ రాము యాదవ్, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్, మాజీ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు సోమి శెట్టి రాజశేఖర్, మండల నాయకులు వంశీ గౌడ్, రమేష్ రెడ్డి, విష్ణువర్ధన్ యాదవ్, గుంటి శేఖర్, కల్మూరి రాములు, మోహన్ రెడ్డి , ధర్మారెడ్డి, విజయకుమార్, గడ్డం మల్లికార్జున్ పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి, ఎంపీపీ కొండారాద సుధాకర్ రెడ్డిలు హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల, కస్తూర్బా పాఠశాలను సందర్శించి విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



పాల్గొన్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే డ్రైవర్ రాజు ఆధ్వర్యంలో శివాలయంలో పూజలు నిర్వహించారు. అదే విధంగా శివాలయం ప్రాంగణంలో ఎమ్మెల్యే అభిమానుల చేతుల మీదుగా కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో అబ్దుల్ రహీం, జయకృష్ణ, సాధిక్, స్వామి, శివ యాదవ్, రవీందర్ గౌడ్, మహేష్, రవి, అచ్యుత్, భాస్కర్ చారి, రాము పాల్గొన్నారు.

పచ్చదనాన్ని చూసి ఓర్వలేకే ప్రభుత్వంపై విమర్శలు

- ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి
- సాగునీటితో వ్యవసాయాన్ని పండగలా చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- సంస్కరణల పేరుతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం మోసం

నవతెలంగాణ-తెలకపల్లి

పచ్చదనాన్ని చూసి ఓర్వలేకే కేంద్ర బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శిస్తున్నారని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. పదేళ్ల ప్రజాప్రస్థానంలో భాగంగా గురువారం మండలంలోని దాసుపల్లి, రామ్‌రెడ్డిపల్లి, చిన్న ముద్దునూరు, జమిస్తాపూర్, నంది పేట, కారువంగ గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ప్రజలు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి హారతులిచ్చి బోనాలతో స్వాగతం పలికారు. గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో వ్యవసాయం దండగ అన్న గత ప్రభుత్వాల నాయకుల తీరును తలదన్నే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సాగు, తాగునీరుతో రైతులు, ప్రజల పాలిట వరంగా మారి వ్యవసాయాన్ని పండగల మార్చిందన్నారు. ప్రభుత్వం గతంలో ఎన్నడు లేనివిధంగా రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, నాణ్యమైన విత్తనాలు ఎరువులు పంటకు మద్దతు ధర, రైతు బీమా లాంటి ఎన్నో సంక్షేమాలను చేపట్టిందన్నారు. తెలంగాణ పచ్చదనాన్ని చూసి ఓర్వలేని కేంద్ర బీజేపీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో జీఎస్టీ పేరుతో ఎన్నో రకాల ఇబ్బందులను పెడుతుందని విమర్శించారు. నిలకడ లేని సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యుని నడ్డి విడిచిందన్నారు. ప్రస్తుతం 200 రూపాయలు తగ్గించి మరల ఒకసారి ప్రజలను మోసం చేసే విధంగా ప్రయత్నిస్తుందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్దికోసం మోసపూరిత వ్యాఖ్యలతో ప్రజలను మోసం చేస్తుందన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లు అవలంబిస్తున్న మోసపూరిత



వాగ్దానాలను ప్రజలు తిప్పికొడతారన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కాంగ్రెస్, బీజేపీలు విమర్శిస్తున్నాయన్నారు. ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరించి ఆశీర్వదించి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీపీ కొమ్ము మధు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్

- ప్రఖండ అధ్యక్షులు పి. వెంకటేశ్వర శర్మ

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

అనాదిగా భారతీయ హైందవ సంస్కృతిలో రక్షాబంధన్ అన్నది అపురూపమైనదని, అనుబంధాలకు, విలువలకు ప్రతీక అని ప్రఖండ అధ్యక్షులు పి.వెంకటేశ్వర శర్మ అన్నారు. విశ్వహిందూ పరిషత్ అచ్చంపేట ప్రఖండ ఆధ్వర్యంలో గురువారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వందలాదిమందికి రక్షాబంధనం కట్టారు.





ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా మహేశ్వరి, అంజనీ మాత సేవా సమితి సునీతాబాయి, హేమలత ,శకుంతల. రక్షిత మహిళా సంఘం జయమ్మ ,పద్మ ,రాజేశ్వరి, దుర్గా వాహిని మీనాక్షి , విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ , సుధాకరయ్య, దామోదర్ శెట్టి, గట్టు అశోక్ రెడ్డి, పుట్టా శ్రీనివాస్ రెడ్డి, కమలేకర్ నాగేశ్వరరావు , కేతేపల్లి వెంకటేష్, శ్రీధర్, బీజేపీ నాయకులు బాలాజీ ,రేణయ్య, రవీందర్, గోపాల్, తపస్ నాయకులు శేఖర్, నాచ్య నాయక్, ఉపాధ్యాయుడు ఖాలిక్ పాల్గొన్నారు.

రాఖీపౌర్ణమి సందర్భంగా అచ్చంపేట వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చందునాయక్ ఆధ్వర్యంలో గురువారం మార్నింగ్ వాక్‌లో వాకర్స్ అందరూ సోదరభావంతో ఒకరికొకరు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇంటింటికీ టీడీపీ

కోడేరు : మండలంలోని నాగులపల్లి గ్రామంలో ఇంటింటికి తెలుగు దేశం పార్టీ ప్రచారంలో డాక్టర్ పగడాల శ్రీనివాస్ గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ మహిళలకు చేసినటువంటి సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ, వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రజలు అందరు వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బీసీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడత రామస్వామి యాదవ్, కోడేరు మండల అధ్యక్షులు ఒర్సు రామకృష్ణ, పులిదండి మైబుస్, రాకేష్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సెప్టెంబర్ 1 నుంచి జరిగే .. నిరసనల్లో పాల్గొనండి : సీపీ(ఐ)ఎం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు , నిరుద్యోగం , ఉపాధి కుదింపునకు వ్యతిరేకంగా సీపీ(ఐ)ఎం ఆధ్వర్యంలో సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేయ నున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి తెలిపారు. గురువారం సీపీ(ఐ)ఎం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని , 9 ఏళ్ల కాలంలో రూ.800లు వంట గ్యాస్ ధరలు పెంచి ప్రస్తుతం ఎన్నికలు రాబోతున్నందున రూ. 200లు తగ్గించి కేంద్ర ప్రభుత్వం మహిళలపై ప్రేమ ఒలకపోస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బియ్యం ధరలకు రెక్కలొచ్చాయని, పప్పుల ధరలు కొండెక్కాయని , కూరగాయలు , నూనె తదితర ధరలన్నీ ఆకాశాన్ని అంటుతున్నాయని పేర్కొన్నారు. కోట్ల మంది ప్రజలు పేదరికంలో మగ్గుతుంటే ప్రజలపై పన్నుల భారం పెంచి మరింత దారిద్రం లోకి నెడుతున్నారని అన్నారు. మనదేశంలో యువత 65శాతం వరకు ఉన్నారని వీరిలో గణనీయమైన సంఖ్యలో ఉపాధి, ఉద్యోగం కరువై నిరుద్యోగులుగా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీలు, పీజీలు చదివిన వారు కూడా కూలీ పనులకు వెళుతున్నారని , ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ హామీ ఏమైందని ప్రశ్నించారు. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలను ఊడబెరుకుతున్నారని , ఈ కాలంలో దాదాపు ఒక కోటి 50 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలే లక్షలాదిగా ఖాళీలు ఉన్నాయని వాటి ని భక్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధపడటం లేదని అన్నారు. దళిత గిరిజన బ్యాక్లాగ్ పోస్టులు కూడా నింపడం లేదని అన్నారు. దేశంలో ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తూ కార్పొరేట్లకు లాభాలు కట్టబెడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. రాష్ట్రంలోని వివిధ రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులు పోరాటాలు చేస్తుంటే వారి సమస్యలను పరిష్కరించడం లేదని వాపోయారు. రెండవ ఏఎన్ఎంలు, 104 ఉద్యోగులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు , అంగన్వాడీలు పోరాటాలు చేస్తుంటే సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే పోరాడుతున్న ఉద్యోగులందరికీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి 7వ తేదీ వరకు సీపీ(ఐ)ఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శాఖలు ఉన్న అన్ని గ్రామాలలో మండల కేంద్రాలలో జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేయనున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీ(ఐ)ఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేరు నరసింహ, నాయకులు లక్ష్మన్న, నరేష్, ఆనంద్, ఈరన్న, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ మాకే బీ ఫామ్ ఇస్తారు..

- ప్రేమలత పల్లయ్య



జోగులాంబ గద్వాల : ముఖ్యమంత్రి కేసీఆర్ అలంపూర్ నియోజకవర్గ బీ ఫాం తనకి కేటాయిస్తారని నియోజకవర్గ నాయకురాలు ప్రేమలత పుల్లయ్య ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రకటించిన అభ్యర్థి నియోజకవర్గంలో విపరీతమైన వ్యతిరేకత ఉందని పార్టీ ఓడిపోయే పరిస్థితులలో ఉందని పేర్కొన్నారు. గురువారం అయిజ మండల కేంద్రం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.వారం కిందట ముఖ్యమంత్రి కేసీఆర్ని సచివాలయంలో కలిసి అలంపూర్ నియోజకవర్గ టికెట్ తమకే కేటాయించాలని వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు. ప్రస్తుత అభ్యర్థి ఈ ఐదేళ్ల కాలంలో ఒక కార్యకర్తను పిలిచి పలకరించినటువంటి దాఖలు లేవని, ఆయనకు కార్యకర్తలు అంటే చులకన భావం, నాయకులు అంటే వ్యతిరేకంగా ఉన్నారని పేర్కొన్నారు. మేము తెలంగాణ రాష్ట్ర ఉద్యమం నుంచి ఈరోజు వరకు బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ అలంపూర్ నియోజకవర్గంలో నిరంతరం పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తీసుకువెళ్తూ నిత్యం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు.మేమిద్దరం ఉస్మానియా యూనివర్సిటీ లో చదువుకుంటూ కులాంతర వివాహం చేసుకున్నామని నాకు టికెట్ కేటాయిస్తే రెండు సామాజిక వర్గాలు (ఎస్సీ, బీసీ) బీ ఆర్ ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తాయన్నారు. అందులో ప్రత్యేకంగా నా కురువ సామాజిక వర్గం నలభైవేల పైన ఓటు బ్యాంకు కలిగి ఉన్నామని, నియోజకవర్గ ప్రజలు మమ్మల్ని కోరుకుంటున్నారని, తమకు కేటాయిస్తే భారీ మెజారిటీతో బీఆర్ఎస్ పార్టీ ఖచ్చితంగా గెలుస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేశవరం మాజీ సర్పంచ్ ఠాగూర్ కృష్ణ,జోగులాంబ ఆలయ ధర్మకర్త రమేష్, హంస నాయకులు ఠాగూర్ తిమ్మప్ప ఉప్పల క్యాంపు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లతీఫ్, సంకపురం రామాంజనేయులు, గోపాల్, కురవపల్లి కృష్ణ, కొత్తపల్లి నాగేంద్ర, కేశవరం లక్ష్మన్న మహేశ్వర్ రెడ్డి, శ్రీరాములు, బాలు,ము గోనిపల్లి హనుమంతు ఏ క్లాస్ పురం వెంకటరాములు, దస్తగిరి, బింగి దొడ్డి తాయప్ప, సిందనూరు తిమ్మప్ప, చిన్న, పరుశరాముడు, రవి, రాజు మరియు పెద్ద మొత్తం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మేఘారెడ్డికి ఘన స్వాగతం

పెబ్బేరు : తిరగబడదాం తరిమికొడదాం అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు చేపట్టిన కార్యక్రమానికి పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లిలో పార్టీ నాయకులకు ఘనస్వాగతం లభించింది. గురువారం రాత్రి కంచిరావుపల్లి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన తిరగబడదాం తరిమికొడదాం కార్యక్రమానకి హాజరైన వనపర్తి కాంగ్రెస్ నియోజకవర్గ నేత తూడి మేఘారెడ్డి, వనపర్తి ఎంపీపీ , యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ బ్రహ్మంగారు, కార్పొకుల వెంకట రాములు కౌన్సిలర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, సెల్ అధ్యక్షుడు గంధం రాజశేఖర్, జిల్లా యోజన మాజీ అధ్యక్షుడు గంధం రంజిత్ కుమార్, తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మైనార్టీ మైనారిటీ అధ్యక్షులు షకీల్, గంధం అంజి తోమాలపల్లి శివకుమార్, కంచిరావుపల్లి యూత్ అధ్యక్షుడు గందంరాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బాలచందర్, రాజేష్ గంధం సాయి జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అనురాగ బంధానికి ప్రతీక రక్షాబంధన్ : కలెక్టర్



జోగులాంబ గద్వాల్ : అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య అనురాగ బంధానికి ప్రతీకగా నిలిచేది రక్షా బంధన్ అని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం కలెక్టర్ చాంబర్ నందు రక్షాబంధన్ ను పురస్కరించుకొని మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాల సదనం చిన్నారులు నీవ్వు నాకు రక్ష, నేను నీకు రక్ష ,మనం దేశానికి రక్ష అంటూ బెటి బచావో - బెటి పడవో పేరిట తయారు చేసిన రాఖీలను కలెక్టర్ వల్లూరు క్రాంతికి చిన్నారులు రక్ష బంధన్ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ఐఏఎస్కి చిన్నారులు రక్ష బంధన్ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాఖీ పండుగ అనేది, అనురాగ బంధం, ప్రేమ ,విశ్వాసానికి ప్రతీక అని , అందరు బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ముషాయిదా బేగం, డీపీఆర్వో చెన్నమ్మ, నరసింహ, సూపరింటెండెంట్ సుధారాణి, ఐసీపీఎస్ సిబ్బంది సురేష్, లక్ష్మి, పద్మ, రమణ, దివ్య, బాల సదనం సిబ్బంది లక్ష్మి, నిర్మల, బాల సదనం చిన్నారులు పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోండి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అర్హులైన ప్రతి ఒక్కరూ సెప్టెంబర్ 19 వరకు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, 18 సంవత్సరాలు పూర్తి అయి న విద్యార్థిని విద్యార్థుల తమ పేర్లను ఓటరు జాబితా లో తప్పక నమోదు చేసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత ప్రిన్సిపాల్స్ను ఆదేశించారు.గురువారం ఐడీఓసీ సమావేశం హాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల, కేజీబీవీ ప్రిన్సిపాల్స్ తో ఓటరు నమోదు ప్రక్రియ, ఓటు పై అవగాహన, ఓటరు యాప్ లో అప్ లోడ్ చేసే విధానం పై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో స్పెషల్ క్యాంపైన్ లో బాగంగా సెప్టెంబర్ 2,3 తేదీలలో ప్రతి పోలింగ్ స్టేషన్ లో ఓటరు జాబితాతో పాటు బీఎల్ ఓ లు ఉంటారని, ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు అయినవా లేదా చెక్ చేసుకోవాలని, ఓటర్గా నమోదు అయితే ఎపిక్ కార్డు నెంబర్ తెలుసుకోవాలని సూచించారు. ఓటరు జాబితా లో మీ పేరు నమోదు అయి వుందా లేదా అన్నది చెక్ చేసుకోవాలని, నమోదు కాకుంటే ఫారం- 6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ముందే నమోదు చేసి ఉంటే చెక్ చేసుకొని ఏవైనా మార్పులు, చేర్పులు, ఉంటే తెలపాలని అన్నారు. సెప్టెంబర్ 2,3 తేదీ లలో ఆయా పోలిగ్ స్టేషన్ లలో బీఎల్ ఓ లు ఉంటారని, వారి పేర్లు, ఫోన్ నెంబర్లు తీసుకోవాలని, జిల్లాలో 3076 మంది యంగ్ ఓటర్లు నమోదై ఉన్నారని, బీఎల్ ఓ లతో ఉన్న జాబితాలో చెక్ చేసుకోవాలని, పూర్తి వివరాలు తెలిసేందుకు తప్పని సరిగా ఆదార్ కార్డు ఉండాలని అన్నారు. ఫోటో మ్యాపింగ్ కరెక్ట్ గా ఉండి డ్రాఫ్ట్ రోల్ వెబ్ సైట్ లో చెక్ చేయాలని సూచించారు. కళాశాలల వారీగా ఓటర్గా నమోదైన వారి వివరాలు ప్రిన్సిపాల్స్ తో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరైతే ఇంకా పేరు నమోదు చేసుకోలేదో వారిని తప్పని సరిగా స్పెషల్ క్యాంపైన్ రోజులలో పేరు నమోదుచేసుకోవాలన్నారు . వికలాంగులు సదరం సర్టిఫికేట్ తో పరు నమోదు చేసుకోవాలన్నారు.





ఏవైనా సమస్యలుంటే 1950 హెల్ప్ లైన్ కాల్ సెంటర్ కు తెలపాలన్నారు. ప్రతి కళాశాలలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ ఓటరు హెల్ప్ లైన్ యాప్ ఎలా ఆన్లైన్ చేయాలనే ధాని పై డెమోద్వారా వివరించారు. ఈ సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు ,ఇంటర్మీడియట్ కో ఆర్డినేటర్ హృదయరాజు, అన్ని కళాశాల ల ప్రినిసిపాల్స్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాల పనులు పూర్తి చేయండి..

పునరావాస కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా కల్లెక్టర్ చాంబర్నందు జిల్లాలోని పునరావాస కేంద్రాల అయిన ర్యాలంపాడు, నాగర్ దొడ్డి, ఆలూరు, చిన్నోని పల్లె సెంటర్లలలో పనుల్లో వేగం పెంచాలన్నారు. చిన్నోనిపల్లి లో పనులు ఎంతవరకు వచ్చాయని, ఎలక్ట్రిసిటీ , విధి లైట్ల కోసం పోల్స్ లైన్స్ వేశారా, . ఎలక్ట్రిసిటీకి సబంధించి గ్రిడ్ సప్లై ఉందా, ఏ ఈ లు అక్కడికి వెళ్లి సరిచూసుకోవాలని , నీటి సరఫరా, రోడ్లు ,మిషన్ భగీరథ పైపు లైన్ లకు సంబంధించిన పనులు వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. గట్టు లిఫ్ట్ ఇరిగేషన్ సబంధించి అవార్డు అయిపోయిందా, ఇంకా మిగిలిన వాటికీ అవార్డు చెయాలని , పనులను ఆలస్యం చేయకుండా సంబంధిత ఇంజినీర్లు పనులు చేయించాలని సూచించారు. ర్యాలంపాడు కు ఎలక్ట్రిసిటీ సంబంధించి ఎస్టిమేట్ ఇవ్వాలన్నారు. మిషన్ భగీరథ అధ్వర్యంలో వాటర్ సప్లై నాగర్ దొడ్డి ఆర్ ఆర్ సెంటర్లో పూర్తి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ , నీటి పారుదల శాఖ అధికారి ఎస్ఈ శ్రీనివాస రావు , మిషన్ భగీరథ ఈ ఈ శ్రీధర్ రెడ్డి , ఏ ఓ బద్రప్ప, వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఎస్ డీసీ సుబ్రహ్మణ్యం , సంబంధిత అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బీమాతో కుటుంబానికి ధీమా : ఎమ్మెల్యే

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ లో రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్య బీమా అనేది ప్రతి వ్యక్తికి తప్పనిసరి అవసరమవుతుందని తెలిపారు నియో జకవర్గంలో ప్రతి మండల కేంద్రంతో పాటు జిల్లా కేంద్రంలో ఉచిత నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీతో కార్పొరేట్ ఆసుపత్రిలో అన్ని రకాల జబ్బులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు , రేషన్ కార్డు తీసుకొచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలో పరిమితిని రూ. 2 లక్షల నుంచి రూ. 5లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు.ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు కూడా ఇవ్వడం జరుగుతు ందన్నారు. గద్వాల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సహకా రంతో వైద్య సేవలు మెరుగుపరచడం జరిగిం దన్నారు. ఇటీవలే జిల్లాకు మెడికల్ కళాశాల మంజూ రు చేశారని తెలిపారు. అదే విధంగా గత ఏడాది నర్సింగ్ కళాశాల మంజూరు చేయగా తరగతులు కూడా కొనసాగుతున్నాయని, త్వరలోనే జిల్లా ప్రజలకు ఆరోగ్యసేవల నిమిత్తం 300 పడకల ఆసు పత్రి వైద్య సేవలు కూడా అందుబాటులోకి రానుందని తెలిపారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని పెంచడం జరిగిందని , అలాగే అన్ని రకాల వైద్య సేవలు అందు బాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. భవిష్యత్లో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు సహాయ సహకారాలతో గద్వాల నియోజకవర్గం వైద్యం, ఆరోగ్య రంగాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తామని, దీనికి అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలు కావాలని కోరారు. గద్వాల నియోజక వర్గం లోని ప్రతి వార్డులో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్, వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి , వెంకట్రాములు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లల సరఫరా..

- జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ గోపాల్



జోగులాంబ గద్వాల : మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర స్థాయిలో మత్స్యకారులకు సబ్సిడీ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని, అందుకు ప్రతి చెరువుకు నాణ్యమైన చేప పిల్లలను సరఫరా చేయాలని మత్స్య సహకారం సంఘం జిల్లా చైర్మన్ గోపాల్ అన్నారు. గురువారం గద్వాల మండలంలోని సంగాల చెరువులో మత్స్య శాఖ అధికారి షకీలా భాను ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చెరువుకు పూజలు నిర్వహించి అనంతరం చేప పిల్లలను చెరువులో వదిలారు. అనంతరం చెర్మన్ మాట్లాడుతూ 100 శాతం రాయితీతో ఇచ్చే చేప పిల్లలను ప్రతి చెరువుకు అందే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సొసైటీ అధ్యక్షుడు వెంకట్రాములు, కన్స్యూమర్ ఫోరం అధ్యక్షులు గట్టు తిమ్మప్ప, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సరోజమ్మ, మత్స్య సహకార సంఘం డైరెక్టర్ మద్దిలేటి, గద్వాల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆత్మారు సంజీవులు, గద్వాల సొసైటీ జనరల్ సెక్రటరీ డిటిడిసి నర్సింహులు, వంట శీను, తదితర సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం



ఇటిక్యాల : మాజీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తిరుపతి దైవదర్శనానికి వెళ్లే క్రమంలో మార్గమధ్యమన ఎర్రవల్లి చౌరస్తా ఆగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీటీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి , గంజిపేట శంకర్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కురువ విజయకుమార్ , రాజు రెడ్డి, అలంపూర్ తాలూకా యూత్ అధ్యక్షులు జోగుల రవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వనపర్తి : వనపర్తి మండలం అంజనగిరి గ్రామానికీ చెందిన సీతారాములు కుమారుడు శంకర్ మరణించడంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచన మేరకు వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగురు ప్రమోద్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి గురువారం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవన్న, ఉప సర్పంచ్ ధర్మేందర్, గ్రామ అధ్యక్షుడు రాజు, గ్రామ యువత అధ్యక్షుడు యాది, సీనియర్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.



బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



ధరూర్ : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో బీసీ కుల వృత్తుల వారికి 48 మందికి లక్ష రూపాయలు చెక్కుల పంపి ణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ ఎప్పుడు లేని విధంగా ఏ ప్రభుత్వాలు కూడా ఇలాంటి ఆలోచన చేయలేదు బడుగు బలహీన వర్గాల సాధకబాధకలు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అన్ని మతాలు, కులాలను గౌరవిస్తూ వారు కూడా ఆర్థికంగా ఎదగాలని అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ గర్వంగా చెప్పారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కులాలకు గౌరవిస్తూ వారి కుల వృత్తులను పూర్వ వైభోగం వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. మత్స్యకారులకు చాపలు ,మోటార్ వాహనాలు పంపిణీ చేశారు. చేనేత కార్మికులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేసి చేనేత కార్మికులు మరణిస్తే వారి కుటుంబానికి చేనేత బీమా ఐదు లక్షలను ప్రభుత్వం తరపున అందించడం జరుగుతుందన్నారు. కల్లు గీత కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన జరిగిందన్నారు. గొల్ల కురుమలకు ఉచితంగా గొర్రెల పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.సమైక్య పాలనలో విధ్వంసం నేడు వికాసం అని గుర్తు చేశారు. అభివృద్ధి , సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి పార్టీలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు సంక్షేమ ఫలాలు అందే విధంగా ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్ధిదారులు లబ్ది పొందే విధంగా కృషి చేస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ అని స్పష్టం చేశారు. ఎస్సీ, బీసీ ,మైనార్టీ, ఎస్టి అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ వారి కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరూ ఎదగాలని ప్రతి ఒక్కరూ సంతోషాలతో తెలంగాణ రాష్ట్రంలో ఉండాలని, బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. దళిత బంధు, గృహలక్ష్మి, మైనార్టీ బందు, పథకాలు అమలు కావడం జరుగుతుందన్నారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న వారికి ప్రభుత్వం తరపున లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ మరొకసారి సీఎం కేసీఆర్ ని నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ధరూర్ మండల అధ్యక్షుడు డీ.ఆర్ విజయ్, రైతు బంధు సమితి మండలం అధ్యక్షుడు ఈశ్వరయ్య, ,సర్పంచులు సంఘం మండల అధ్యక్షుడు రఘువరన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పద్మమ్మ, స్థానిక ఎంపీటీసీ శివ లీల, దౌలన్న, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, శ్రీనివాస్ రెడ్డి, సర్వారెడ్డి, ప్రభాకర్ గౌడ్, రంగస్వామి, వేణు, శ్రీరాములు, మోనేష్ మారోజు, రాఘవేంద్ర రెడ్డి, ఆనంద్, హనుమంతు రెడ్డి, అబ్రహం మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ్ ఉపాధ్యక్షుడు జాంపల్లి భరతసింహా రెడ్డి నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో నాయకులు



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం పట్టణ కేంద్రానికి చెందిన గ్రంథాలయం లక్ష్మయ్య కుమార్తె లోకేశ్వరి వివాహ వేడుకలు వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్ హాల్లో గురువారం ఘనంగా జరిగాయి. మదనాపురం మండలంలోని ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పెద్దలు వివాహానికి హాజరై నూతన వధూవరులు లోకేశ్వరి,రాజేష్లను ఆశీర్వదించారు.

ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



ఉండవల్లి : 2009 వరదల్లో పంపునకు గురైన మద్దూరు గ్రామాన్ని సందర్శించి అక్కడున్న ప్రభుత్వ స్థలాన్ని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ పరిశీలించారు. గురువారం మనపాడు మండల కేంద్రాన్ని సంద ర్శించి అక్కడ పరిస్థితులపై ఆరా తీశారు. వరదల ప్రభావం వల్ల సర్వం కోల్పో యిన బాధి తులకు ఇళ్ల స్థలాలు పంపిణీ పై అదనపు కలెక్టర్ పరిశీ లించారు. అధికారులకు వెంచర్లేవుట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. గ్రామంలో ఈ స్థలాలు లేని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ స్థలానికి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు , తహసీల్దార్, మండల పంచాయతీ రాజ్ అధికారి అంజిరెడ్డి , స్థానిక అధికా రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
నారాయణపేట
శుక్రవారం | సెప్టెంబర్ 01, 2023 | www.navatelangana.com

లోఓల్టేజీ సమస్య తీర్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



పెద్దకొత్తపల్లి : మండలంలోని మారేడుమాన్ దిన్నే గ్రామంలో ఎన్నో దశాబ్దాల పాటుగా నెలకొన్న లోఓల్టేజ్ విద్యుత్ సమస్యను కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి నెరవేర్చినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఎన్నోసార్లు గతంలో పాలించిన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినాపరిష్కారం కానీ విద్యుత్ సమ స్య ప్రస్తుత ఎమ్మెల్యే బీరం దృష్టికి గ్రామస్తులు , మండల జెడ్పీటీసీ ఆధ్వర్యంలో బీ.ఆర్.ఎస్. ప్రజాప్రతినిధులు కలిసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత విద్యుత్ అధికా రులతో మాట్లాడి పెరుగుతున్న గ్రామ జనాభా అవసరాలకు తగినట్లు అవసరమయ్యే అధిక సామర్థ్యం (మూడు...25 కె.వి.) కలిగిన నియంత్రికలను మంజూరి చేయించినందుకు ఎమ్మెల్యేకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల ఏర్పాట్లపై అవగాహన ఉండాలి : కలెక్టర్

నారాయణపేటటౌన్ : రాబోయే సాధారణ ఎన్నికల ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై సంపూర్ణ అవగాహన ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నోడల్ ఆఫీ సర్లు, శిక్షణ ఎన్నికల ఖర్చు కంప్లైంట్స్ తదితర వాటిపై సమీ క్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్ నలుగురు సభ్యులు ఉండి మూడు షిఫ్టులుగా పనిచేస్తారని తెలిపారు. గతంలో 20 కేసులు నమోదు అయ్యాయని, వీడియో సర్వేలెన్సు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ కి వీడియో గ్రాఫర్ ఉంటాడని పేర్కొ న్నారు. గతంలో ఫ్లయింగ్ స్క్వాడ్ వారు ఎంత సీజ్ చేశారని అడిగి తెలుసుకున్నారు. సెక్టోరియల్ అధికారి ఎన్నికల శిక్షణ పొందాలన్నారు. వీ వీ.ప్యాట్ కంట్రోల్ యూనిట్లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ లకు ట్రైనింగ్ తదితర విషయాలు పై సూచనలు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎస్డీ. సీ రాజేందర్ గౌడ్, డీఆర్డీఏ గోపాల్, కోపరేటివ్ అధికారి, డీపీఆర్ఓ రషీద్ తదితరులు పాల్గొన్నారు.





ప్రతి చేనేత మగ్గంను జియో ట్యాగ్ చేయాలి

నారాయణపేటటౌన్ : ప్రతి చేనేత మగ్గంను జియో ట్యాగ్ చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం కలెక్టర్ చాంబర్లో చేనేత హ్యాండ్లూమ్ జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జియో ట్యాగ్ చేయడంతో ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని అన్నారు. జిల్లాలో ఎన్ని సొసైటీలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సొసైటీలో సభ్యత్వాలు పెంచి వాటిని ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. కొత్త సభ్యులను చేర్పించి సొసైటీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం నేతన్న బీమా పథకం అమలు చేసిందని ఎవరైనా చేనేత కార్మికులు మరణిస్తే రూ.5 లక్షలు ప్రమాద బీమా వర్తిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో చేనేత జోలి శాఖ ఏడీ బాబు, డీఆర్డీఏ గోపాల్ నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డీసీఆర్బీ కార్యాలయాల తనిఖీ



నారాయణపేటటౌన్ : వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం నారాయణపేట ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు డిస్ట్రిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరో కార్యాలయాలు డీసీఆర్బీ, ఐటీ కోర్, క్లూస్ టీం, కంట్రోల్ రూమ్ తదితర కార్యాలయాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్లో జరిగే క్రైమ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను, రికార్డు చేయాలని, వాటిని ఆన్లైన్లో నమోదు చేయాలని ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అన్నారు. ఐటీ కోర్ టీం పోలీసులు పోలీస్ స్టేషన్లో సాంకేతికపరమైన ఇబ్బందులు తెలుసుకొని వారికి తగిన సలహాలు,సూచనలు ఇవ్వడంతో పాటు పోలీస్‌స్టేషన్లో అందుబాటులో ఉండాలని సూచించారు. సాంకేతికపరంగా పూర్తి సహకారం అందించాలని ఐటీ కోర్ సిబ్బందికి సూచించారు. జిల్లాలో జరిగే క్రైమ్స్ హత్యలు, దొంగతనాలు, దోపిడీలు జరిగినప్పుడు క్లూస్‌టీం పోలీసులు సాంకేతికంగా దొంగతనాలు నేరాలను ట్రేస్ చేయాలని, వాటికి సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉంటూ జిల్లాలో అత్యవసర సమయంలో ప్రజలు చేసే కాల్స్ పట్ల వేగవంతమైన స్పందన కలిగి ఉంటూ డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు వేగవంతంగా స్పందించి లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని, పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ వచ్చినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు సిబ్బంది అందరూ క్రమశిక్షణతో నీతి నిజాయితీ నిబద్ధతతో ఎటువంటి రిమార్కులు లేకుండా విధులు నిర్వర్తించి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. నూతన సాంకేతిక వ్యవస్థ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శేఖర్ బాబు, డీసీఆర్బీ ఎస్సై సునీత, ఎస్పీ ఎస్సై సురేష్, ఐటీ కోర్, క్లూస్ టీమ్, కంట్రోల్ రూమ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు అకర్షితులై .. బీఆర్ఎస్‌లో చేరిక



ఊట్కూర్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గత కొన్ని రోజుల నుంచి మండలం నుంచి వివిధ పార్టీల కార్యకర్తలు, అభిమానులు, యువకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని వివరించారు. గురువారం మండలంలోని బిజ్వార్ గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన దాదాపు 70 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు . పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు అమలు చేసి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. కార్యక్రమంలో బిజ్వార్ బీఆర్ఎస్‌నాయకులు,అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే సర్కార్ లక్ష్యం

– ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



ఊట్కూర్ : ప్రజల సంక్షేమమే సర్కార్ లక్ష్యమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మక్తల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మైనార్టీ సంక్షేమం ద్వారా మైనార్టీలకు ఆర్థిక సహాయ పథకం కింద మంజూరైన లక్ష రూపాయల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందరికీ అందేలా చూడడానికి తనవంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పేదలకు వరంగా ప్రభుత్వ పథకాలు ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం సంక్షేమ రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్‌గౌడ్ , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి , ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాశ్ రెడ్డి, ఉపసర్పంచ్ హిబాద్ తుల్ రహిమాన్ , చిన్న పొర్ల ఎంపీటీసీ రవి ప్రసాద్ రెడ్డి , బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు జమీర్ అలీ , ఎస్ఎంషకీల్ , నాసిర్ ఖాన్ , వివిధ గ్రామాల లబ్దిదారులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది

– డీసీసీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి

నారాయణపేటటౌన్ : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని డీసీసీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను 100 రోజుల్లో ఒక్కొక్కటి అమలుపరుస్తుందని అన్నారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందని దీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో హామీలను నెరవేరుస్తున్న ందుకు ఏఐసీసీ నాయకులకు, కర్ణాటక ప్రభుత్వానికి నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీతరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ నేత, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నారాయణపేట మాజీ ఎంపీపీ సదా శివ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, కౌన్సిలర్ సలీం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రవి కుమార్, కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.



భద్రతపై భరోసా కల్పించేందుకు రూట్ మార్చ్

– సీఐ ఎన్. రాజేందర్



మరికల్ : మండల కేంద్రం, మండల పరిధిలోని గ్రామాలలో ఎస్పీ ఎన్ . వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు గురువారం ఉదయం మరికల్ మండలంలోని చిత్తనూరు, ఎక్లాస్ పూర్ గ్రామాలలో , సాయంత్రం మరికల్ టౌన్ లో రాబోయే ఎలక్షన్స్, గణేష్ పండుగల సందర్భంగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్ , మరికల్ సర్కిల్ పోలీసులతో ప్రజలకు భద్రత పై భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్‌ను మరికల్ సీఐ రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ ఉదయం చిత్తలూరు, ఎక్లాస్పుర్ గ్రామాలలో, సాయంత్రం మరికల్ టౌన్‌లో పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమై మద్వార్ రోడ్డు నుంచి కూర్వ గేరి పోచమ్మ దేవాలయం మీదుగా ఎస్సీ కాలనీ, రైచూర్ రోడ్డు, నారాయణపేట రోడ్డు గుండా పోలీస్ స్టేషన్ వరకు పోలీసు ఫ్లగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షించడానికి, రాబోయే ఎలక్షన్స్ వివిధ పండుగలు (గణేష్, మిలాద్ ఉన్ నబీ) పురస్కరించుకొని మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి వీధుల గుండా రూట్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మరికల్ మండలంలో శాంతిభద్రతలు కాపాడటానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నామని అందులో భాగంగా ముందస్తు భద్రత చర్యలు చేపడుతున్నామని, అందుకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ లు రాజేందర్, రాబిన్ బాబు, సూరజ్, ఎస్సై హారి ప్రసాద్ రెడ్డి, ఆర్ఏఎఫ్ ఫోర్స్, , పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

62 రోజుకు చేరిన నిరవధిక రిలే ధర్నాలు



మరికల్: మండలంలోని చిత్తనూరు ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని చేపట్టిన నిరవధిక రిలే ధర్నాలు గురువారానికి 62 రోజులకు చేరాయి. ఈ సంధర్భంగా ధర్నా శిబిరానికి ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగరాజు మద్దతు ఇచ్చి మాట్లాడారు. చిత్తనూరు ఇథనాల్ కంపెనీ యజమానులు లోపట లోపటనే కంపెనీ ని నడిపిస్తు న్నారన్నారు. కంపెనీలో పనిచేసే శ్రామికులు గాయా ల పాలైనా.. కెమికల్స్ వల్ల వారికి కళ్లు పోతున్నా ఎవరూ పట్టించుకునేవారే లేకుండా పోయారన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు స్పందించి కంపెనీ యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. ఈ ధర్నాలో కేవీపీఎస్ నాయకులు బండారి నర్సప్ప, కె.మహాదేవ్, రైతు నాయ కులు యూ. రామచంద్రయ్య, యు. మధు, అల్లీసాబ్, చిత్తనూరు యువక మండలి నాయకులు పీ. మురళి, ఇర్ఫన్ పటేల్, బన్ని యాదవ్, మహ్మద్ రఫీ, బండారి రామ చంద్రయ్య, బండారి నరేందర్, పర్ధిపురం నర్సప్ప, బండారి వెంకటయ్య, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక భరోసా నింపడమే ప్రభుత్వ లక్ష్యం

– జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శాసం రామకృష్ణ



కోస్గి : గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల్లో ఆర్థిక భరోసా నింపడమే ప్రభుత్వ లక్ష్యం అని నారాయణపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శాసం రామకృష్ణ, జెడ్పీటీసీ ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 47 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, రైతు బంధు, దళిత బంధు, కులవృత్తులకు లక్షరూపాయల సహాయం, లక్ష రూపాయల రుణ మాఫీ, మరెన్నో పథకాలతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల్లో ఆర్థిక భరోసాను బీ ఆర్ ఎస్ ప్రభుత్వం కల్పిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మధుకర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల శిరీష, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, ఆర్ ఐ సుభాష్, కౌన్సిలర్లు బాలేష్ ,మాస్టర్ శ్రీనివాస్, పోషప్ప,రాజశేఖర్‌రెడ్డి , నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాఖీ పౌర్ణమి



ఊట్కూర్ : రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలో రాఖీ పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. అక్కా, చెల్లెళ్లు, తమ్ముడు , అన్నలకు రాఖీ కట్టారు . గ్రామంలో శ్రీలక్ష్మి మేఘానికి రాఖీ కట్టి వర్షాలు కురిపించి పత్తి, కంది తదితర పంటలను రక్షించాలని ప్రార్థించారు. చిన్నపొర్లలో కుల,మతాలకు అతీతంగా రాఖీ పౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. ఆర్ఎంపీ డాక్టర్ మక్బూల్‌పాషకు మహిళలు రాఖీ కట్టారు.

నర్వ : జిల్లా వ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. సోదరీమణులు,సోదరుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీక అయిన రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) వేడుకలు నర్వ మండలం లోని రాయికోడ్,లంకాల,యాంకీ, రాజుపల్లి,సీపూర్, కల్వాల్ తదితర గ్రామాల్లో సంబురంగా జరిగాయి. వయసు తారతమ్యం లేకుండా అందరూ ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇంటింటా రాఖీ పండుగ సందడి నెలకొంది. సుదూర ప్రాంతాలలో ఉన్న సోదరీమణులు తమ పుట్టిళ్లకు వచ్చి అన్నద మ్ములకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా ఫ్యాన్సీ షాపులు, స్వీట్ స్టాల్స్, పండ్ల దుకాణాలు కొనుగోలు దారులతో సందడిగా కనిపించాయి.

హైకోర్టు ఆర్డర్లను ఉల్లంఘిస్తే ఊరుకోం : సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా



నారాయణపేట టౌన్ : హైకోర్టు ఆర్డర్‌ను ధిక్కరిస్తే ఊరుకోం అని సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా జిల్లా కార్యదర్శి బీ . రాము అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్లో గురువారం సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా 48 సర్వే నెంబర్లు నర్సిరెడ్డి కాలనీ లబ్ధిదారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ పట్టణ కార్యదర్శి కెంచ నారాయణ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా జిల్లా కార్యదర్శి బీ.రాము, డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ హాజరై మాట్లాడుతూ హైకోర్టు ఆర్డర్ ను అధికారులు ధిక్కరిస్తే ఊరుకునేది లేదని అన్నారు. పేదల భూముల జోలికి అధికారులు రావద్దని హైకోర్టు నర్సిరెడ్డి కాలనీవాసులకు సర్వేనెంబర్ 48 లో ఉన్న ప్లాట్లు దక్కుతాయని తీర్పు ఇచ్చిందని అన్నారు. అయినను బుధవారం ఉట్కూరు ఎమ్మార్వో సతీష్ కుమార్, ఉట్కూరు ఎస్సై గోకర్ సర్వేనెంబర్ 48 ప్లాట్ల దగ్గరకు వచ్చి అక్కడ ఉన్న కాలనీవాసులను భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదని అన్నారు. ఉట్కూర్ మండలం వల్లంపల్లి శివారులో సర్వే నెంబర్ 48/2 లో గల 508 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల కోసం 15 ఎకరాల భూమిని నాటి ప్రభుత్వం కేటాయించడం జరిగిందని, కానీ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో పట్టా సర్టిఫికెట్ కలిగిన ప్లాట్లను, భూములను లాక్కునే ప్రయత్నం చేస్తుందన్నారు. స్థానిక అధికారులు లబ్ధిదారులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు లబ్ధిదారుల దగ్గర ఉన్న పూర్తి వివరాలు స్వీకరించి లబ్ధిదారుల వైపే న్యాయం ఉందని భావించి, సర్వే నెంబర్ 48/2 గల స్థలం లబ్ధిదారులకే చెందుతుందని, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులను జారీ చేసినట్లు పేర్కొన్నారు. హైకోర్టు ఆర్డర్ కాపీలను జిల్లా అధికారులకు లబ్ధిదారులు అందజేసినట్లు వివరించారు.అయినా కూడా హైకోర్టు ఆర్డర్ ధిక్కరిస్తూ ఉట్కూరు ఎమ్మార్వో సతీష్ కుమార్, ఉట్కూర్ ఎస్సై గోకర్ లు , వల్లంపల్లి శివారులో గల సర్వే నెంబర్ 48/2 లో కేటాయించిన ప్లాట్ల దగ్గరికి వచ్చి, తమ ప్లాట్ల దగ్గర పనులు చేసుకుంటున్న లబ్ధిదారులను భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా ఉట్కూర్ ఎస్సై మీ అందరి మీద కేసులు నమోదు చేస్తానని బెదిరింపులకు గురిచేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కోర్టు ఆర్డర్ ఉల్లంఘన కిందపై అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి, జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ఇప్పటికైనా హైకోర్టు ఆర్డర్ను గౌరవించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు అడ్వకేట్ కాలేశ్వర్, పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయ, మండల కార్యదర్శి బీ నరసింహ, ఏ ఐ పీ కే ఎం జిల్లా కార్యదర్శి ప్రశాంత్, పార్టీటౌన్ సహకార దర్శి అంజి, మైనార్టీ కాలనీ, అధ్యక్షులు, సాదిక్, సలీం , పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్, పీ వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి సలీం , లబ్ధిదారులు బాలరాజ్, భీమయ్య, నగేష్, నాగమణి భగవాన్,లక్ష్మణ్, శ్రీకాంత్, నాగమ్మ, రవి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.